బీరప్ప ఆలయంపై భూరికార్డు నమోదుకు వినతిపత్రం



నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని ఎల్గోయి గ్రామంలో గల బీరప్ప స్వామి దేవాలయ భూమిని ధరణి రికార్డులో నమోదు చేయాలని ఆ గ్రామానికి చెందిన బీరప్ప గొర్రెల పెంపకందారుల సంఘం సభ్యులు శనివారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన నర్సగొండ, మాణెయ్య, దండు మానెమ్మలు గతంలో 9.02 ఎకరాల తమ భూమిని బీరప్ప స్వామి దేవాలయానికి ఇచ్చారు. కానీ ఇట్టి భూమిని ధరణి రికార్డుల్లో నమోదు చేయకుండా ఖాస్తు కాలంలోనే ఉంచారు. అయితే ఈ భూమి ప్రస్తుతం నిమ్జ్ పరిధిలోకి వెళ్లిపోవడంతో అందుకు సంబంధించిన పరిహారాన్ని పట్టాదారులకు చెల్లించడానికి అధికారులు నిర్ణయించకుండా దేవాలయం పేరుపై ధరణి రికార్డుల్లో నమోదు చేయాలని సంఘం సభ్యులు వినతిలో పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో దండు గుండప్ప, పెద్దగొల్ల కిష్టన్న, ఎల్లన్న, అంజన్న, నర్సింలు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

ఆదివారం | 01 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

పండుగలు శాంతియుత వాతావరణంలో జరపాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పండుగలు శాంతియుత వాతావరణంలో జరపాలని పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ముదిరాజ్ భవన్‌లో శనివారం నిర్వహించిన వినాయక మండపాల నిర్వహకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పండుగలను శాంతియుతంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరుపు కోవాలన్నారు. వినాయక విగ్రహాలు నిలబెట్టాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్, జిహెచ్ ఎంసి, విద్యుత్, ఫైర్ అనుమతులు కచ్చితంగా తీసుకోవాల న్నారు. మండపాల వద్ద ఎట్టి పరిస్థితుల్లో డీజేలు అనుమతించబోవన్నారు. ఒకే రోజు నిమజ్జనం చేసే విధంగా నిర్వాహకులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ రెడ్డి, జిహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ సురేష్, ఎస్సై ఆసిఫ్ అలీ, విద్యుత్, ఫైర్, జిహెచ్‌ఎంసీ, ఆర్‌అండ్‌బి అధికారులతో పాటు పట్టణ పెద్దలు, వివిధ మండపాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జిల్లా జడ్జిని కలిసిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో జిల్లా జడ్జి కె.సాయి రమాదేవిని శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జిల్లాలో జరుగుతున్న న్యాయ వ్యవస్థకు సంభందించిన విషయాల గురించి కాసేపు చర్చించారు.



గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు కిరణ్

నవతెలంగాణ-చేర్యాల

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ శనివారం గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ రియాజ్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. చేర్యాల మున్సిపాల్టీ కేంద్రంలో ఉన్న గ్రంథాలయ అస్తవ్యస్తంగా ఉందని సౌకర్యాలను మెరుగుపరచడానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,దాసరి శేఖర్, వెంకీర్యాల రవి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలను ఉన్నతాధికారులు సందర్శించాలి

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ గురుకులాలను జిల్లా ఉన్నతాధికారులు సందర్శించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంజిత్ రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్‌లు కోరారు. శనివారం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు వైరల్ ఫీవర్లతో బాధపడుతున్నారని, జిల్లా వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ ప్రభుత్వ పాఠశాల, కాలేజీలు, హాస్టల్స్, కేజీబీవీ, మోడల్, ఎంజెపి లలో వర్షాకాలం వైరల్ ఫీవర్‌లు వచ్చి విద్యార్థులు జ్వరాల బారిన పడి, అనారోగ్యంకు గురై ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలల ఉపాధ్యాయులు పట్టించుకోవడంలేదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వాటిని తనిఖీ చేయాలని విజ్ఞప్తి చేశారు.



వరద ముప్పు కాలనీవాసులు జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-జహీరాబాద్

పట్టణంలోని లోటత్తు ప్రాంతాలు.. వరద ముప్పు కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి సూచించారు. జహీరాబాద్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన వసంత్ విహార్, బృందావన్ కాలనీల్లో శనివారం పర్యటించి అక్కడ ఉన్న వరద నీటి డ్రైనేజీలను శుభ్రం చేయించారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి, రాజ్‌కుమార్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నరేందర్ రెడ్డి





నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్‌గా సర్దార్ ఖాన్, పాలక వర్గాన్ని నియమిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం రాత్రి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చేతికి ఉత్తర్వులు అందించారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, జగదేపూర్ మండలం గొల్లపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణానికి చెందిన నాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడుగా పదేండ్లు గుర్తింపు పొందారు. పోటాపోటీగా మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవుల కోసం కాంగ్రెస్‌లో పోటీపడినప్పటికీ డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి తన రాజకీ య చతురతతో తన వర్గానికి మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని దక్కించుకున్నారని చెప్పాలి.

రాసోల్, మూర్కుంజల బస్సును పున:ప్రారంభించాలి



నవతెలంగాణ-కంగ్టి

నారాయఖేడ్ నుంచి తడ్కల్ మీదుగా మూర్కుంజల, రాసోల్ వరకు బస్సును పున:ప్రారంభించాలని బీఆర్‌ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్ శనివారం రోజున ఆర్‌టీసి మేనేజర్ మల్లేషం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేషం మాట్లాడుతూ గతంలో బస్ నడిచేదని.. ప్రస్తుతం ఆ సేవలను నిలిపివేశారన్నారు. దాంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి ఆ బస్సును పునరుద్దరించాలని విజ్ఞప్తి చేశారు.



సాగు భూములను లాక్కోవద్దు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఫార్మాసిటీ కంపెనీలు రైతుల సాగు భూములను లాక్కోవాలని చూస్తే ఊరుకునేది లేదని ఆందోళన తీవ్రతరం చేస్తామని బాధిత రైతులు హెచ్చరించారు. వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బాధిత రైతులు డప్పూర్ శివరాజ్ రవికుమార్ డిమాండ్ చేశారు.

సాకి చెరువులో 18 అక్రమ కట్టడాల గుర్తింపు

- పటాన్‌చెరులో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సుడిగాలి పర్యటన
- పటాన్‌చెరులోని సాకి చెరువు పరిశీలన



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు సాకి చెరువును మరో ట్యాంక్‌బండ్‌గా సుందరీక రిస్తామంటూ గత పాలకుల నుంచి చెప్పుకొస్తున్నా.. నేటికీ అది సాధ్యం కాకపోగా రోజురోజుకు కబ్జా కోరల్లో చిక్కుకుని సాకి చెరువు కుంచించుకుపోతుంది. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం సాకి చెరువు ఎఫ్‌టిఎల్ లోని కబ్జాలను పరిశీలించారు. దాంతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. కాగా సాకిచెరువు ఎఫ్‌టీఎల్ విస్తీర్ణం 135 ఎకరాలకు గాను అందులో పదుల ఎకరాల్లో చెరువు కబ్జాకి గురైనట్లు, అందులో 18 అక్రమ కట్టడాలు గుర్తించినట్లు అధికారులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా సాకి చెరువును ఆనుకొని తూవ ఖలు మూసివేసి ఇన్‌కోర్ సంస్థ బహుళ అంతస్తులను నిర్మిస్తున్నట్టు ఆరోపణలు రావడంతో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నక్కవాగు బఫర్ జోన్ కబ్జా చేసి కొందరు బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టినట్లు ఫిర్యాదులు రావడంతో ఆ నిర్మాణాలపై దృష్టి సారించి అధికారులు వివరణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఉపకమిషనర్ సురేష్ టీపీఓ మధు తదితరులు పాల్గొన్నారు.

జేజే యాక్ట్ 2015 చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్‌పై సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

జె.జె. యాక్ట్-2015, 'చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్' పనితీరు, సిసియల్స్ ఇంటర్వ్యూ (విచారణ)లో పోలీసుల పాత్ర పై నల్సార్ యూనివర్సిటీ, యూనిసెఫ్, చైల్డ్ ప్రొటెక్షన్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డిలో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా పోలీసు శాఖ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. చైల్డ్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ డిపార్మెంట్ల సహకారంతో ప్రతి సంవత్సరం ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ వంటి కార్యాక్రమాలు నిర్వహిస్తూ బాల కార్మికులకు విముక్తి కల్పించడం జరుగుతుందన్నారు. బాలలు కార్మికులుగాను, నేరస్తులు గాను మారడానికి గల కారణం వారి ఆర్థిక పరిస్థితి వారు పెరిగే పరిసరాల ప్రభావమన్నారు. సిసిఎల్ అండ్ చైల్డ్ కాన్ఫ్లిక్ట్ విత్ లా ను ఇంటర్వ్యూ (విచారణ) చేసే సమయంలో చైల్డ్ వెల్ఫేర్ పోలీస్ అధికారి యూనిఫాంలో ఉండకూడదని, వారిని పోలీసు స్టేషన్లో ఇంటర్వ్యూ చేస్తున్నామని తెలియకుండా, వారిని ఆడుకునే విధానంలో, ఒక ఫ్రెండ్లీనేచర్‌లో ప్రశ్నించాలని సూచించారు.

అనంతరం నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బాలకృష్ణ మాట్లాడుతూ.. జె.జె.యాక్ట్-2015 లో ఉన్నటువంటి ప్రతి విషయాన్ని పోలీసు అధికారులతో క్షుణ్ణంగా వివరిస్తూ పిల్లలతో మాట్లాడేటప్పుడు మృదువుగా మాట్లాడాలని సూచించారు. చట్టానితో విభేదిస్తున్న పిల్లలను సరైన మార్గంలో పెట్టే బాధ్యత పోలీస్ శాఖపై ఉందన్నారు. బాల కార్మికులు, వదిలి వేయబడిన లేదా బిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి చదువుకునే విధంగా ప్రోత్స హించాలని సూచించారు. యూనిసెఫ్ డేవిడ్ రాజు మాట్లాడుతూ.. చైల్డ్ వెల్ఫేర్ లో పోలీస్ శాఖ విధులు మరియు "జువెనైల్ జస్టిస్ లా" అంటే ఏమిటి వంటి సెక్షన్ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి లలిత కుమారి, అదనపు ఎస్పీ సంజీవ రావ్, నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బాలకృష్ణ, యూనిసెఫ్ బృందం డేవిడ్ రాజ్, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ రాజారెడ్డి, సిడబ్ల్యూసి మెంబర్స్, యస్.బి. ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ, నార్కోటిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్, డీసీఆర్బీ. ఇన్‌స్పెక్టర్ బి. రమేష్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రమీల, జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో ఎత్తులకు పై ఎత్తులు వేస్తా

నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

రాజకీయాల్లో ఎత్తులకు పై ఎత్తులు వేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునితారెడ్డి హాజరై చెక్కులు పంపిణీ చేసే క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఫాష, ప్రవీణ్ రెడ్డి , వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు రాకేష్ సభాస్థలి వద్దకు చేరుకొని ప్రోటోకాల్ విషయమై ఘర్షణకు దిగారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు ఘర్షణ పడుతుండగా, ఎమ్మెల్యే సునీత రెడ్డి కలగజేసుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని ఇలాంటి చర్యలకు భయపడే ప్రసక్తే లేదని, ఇలాంటి రాజకీయాలు ఎన్నో చూశానన్నారు. సునీత రెడ్డి ఎవరికి భయ పడదని హెచ్చరించారు. సుదీర్ఘ రాజకీయం అనుభవం ఉన్న తనకూ రాజకీయాల్లో ఎత్తుకు పై ఎత్తు రాజకీయాలు తెలుసునని, ప్రజా సమస్యలపై ఎన్నో ఏళ్లుగా నిరంతరం పోరాటం చేస్తున్న తనకు ఇలాంటి రాజకీయాలు కొత్తేమి కాదన్నారు. పార్టీ కార్యకర్తలకు తాను అండగా ఉండి ఒంటరిగా ఎదుర్కొనే సత్తా తనలో ఉందని ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ వారు స్టేజిపై కూరో ్చవడంతో, బీఆర్‌ఎస్‌లో కొత్తగా కాంగ్రెస్ పార్టీ వారు జాయిన్ కావడం సంతోషకరమని ఎమ్మెల్యే సునీత రెడ్డి అనడంతో సభా ప్రాంగణం వివాదంతో దద్దరిల్లింది.

నియోజకవర్గానికి 492 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు

నర్సాపూర్ నియోజకవర్గంలో 492 చెక్కులు వచ్చాయని జిల్లాలో ఎక్కడ లేని విధంగా కౌడిపల్లి మండలానికి 79 సీఎంఆర్ చెక్కులు వచ్చాయని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ ఉన్నా పనిచేయని పేదలకు సీఎంఆర్ చెక్కులు వరం లాంటిదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు బీఆర్‌ఎస్ తరపున బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలంతా పోరాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని స్పష్టం చేశారు. రైతులను రుణమాఫీ పేరుతో నట్టేట ముంచిందని ఇప్పటికైనా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేంతవరకు రైతుల పక్షాన పోరాడుతానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలయ్యేంత వరకు ప్రజాక్షేత్రంలో ఉండి పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్ర మంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సార రామా గౌడ్, మాజీ ఎంపీపీ రాజు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, మాజీ సిటీ చైర్మన్ చిలుముల దుర్గా రెడ్డి మాజీ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ సర్పంచులు అల్మాయిపేట ఎల్లం మహిపాల్ రెడ్డి సంజీవ్ సుధాకర్ కాంతారావు నాయకులు సారా కిషోర్ గౌడ్ లింగం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సార ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో జరిగే విద్యార్థి మహా గర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని పలు పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారం చేపట్టి 7 నెలలు గడు స్తున్నా విద్యారంగ సమస్యలు ఎక్కడివక్కడే కోకొల్లలుగా తిష్ట వేశాయన్నారు. విద్యారంగాన్ని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేదన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని విమర్శించారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించడం లేదన్నారు. తదితర సమస్యల పరిష్కారం కోసం జరిగే మహాగర్జనను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నస్రీన్ అజయ్ కిరణ్ మధు తదితరులు పాల్గొన్నారు.

బాలికలను తిడుతున్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ- గజ్వేల్

రంగారెడ్డి శంషాబాద్ మండలం పాలమాకుల గురుకులంలో బాలికలను కులం పేరుతో దుర్భాషలాడుతూ నాణ్యమైన ఆహారం అందించకుండా నిర్లక్ష్యం, వివక్ష పాటిస్తున్న ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకోవాల్సిన బాలికలు రోడ్డు ఎక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్,కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యాలయలో కనీస వసతులను కల్పించాలన్నారు. గురుకుల విద్యార్థులకు బడ్జెట్ కొతలు లేకుండా చూడలన్నారు. గుడుల మీద వున్న దృష్టి బడుల పై సారించి ఆధునికమైన వసతులతో తీర్చిదిద్దాలన్నారు.

నేడు సీపీఎస్ పెన్షన్ విద్రోహ దినం..



నవతెలంగాణ-బెజ్జంకి

ఉద్యోగ ఉపాధ్యాయలకు సెప్టెంబర్ 1 సీపీఎస్ పెన్షన్ విద్రోహ దినమని ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాసం తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు దరించి నేడు జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శన చేపట్టాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

అధికారులు, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి వీల్లేదు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

వినాయక చవితి పండుగ సందర్భంగా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి వీలులేదు అని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలోఎస్పీ మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకునే విధంగా చూడాలన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా మండపాలను ఏర్పాటు చేసుకొని గణేష్ విగ్రహలను ప్రతిష్ట చేయాలనుకునే ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ చూపిన https://policeportal.tspolice.gov.in లింక్ ద్వారా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అధికా రులు ప్రతి మండపాన్ని ప్రత్యేకంగా సందర్శించాలని, మండపాల వద్ద సరైన భద్రత సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ప్రైవేట్ స్థలంలో విగ్రహ ప్రతిష్టించే వారు స్థల యజమానులచే అనుమతి తీసుకున్న పత్రం కూడా అప్లికేషన్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. తమ, తమ ఏరియాలలో వివిధ మతాలకు చెందిన పెద్దలతో పీస్ మీటింగ్ నిర్వహించాలని, మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచి ముందస్తుగా బైండోవర్ చేయాలన్నారు. జిల్లా ప్రజలు గణేష్ మండప నిర్వాహకులు ఎవ్వరూ కూడా బలవంతపు చందాలను వసూళ్ల చేయరాదని సూచించారు.

జైలును సందర్శించిన ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి



నవతెలంగాణ-సిద్దిపేట

జాతీయ న్యాయసేవాధికారసంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా జైలును శనివారం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ స్వాతి రెడ్డి సందర్శించారు. ఖైదీల వంట గది, స్టోర్ రూమ్, టాయిలెట్స్‌ను ఆమె పరిశీలించారు. ఖైదీలకు కల్పిస్తున్న భోజన వసతుల గురించి జిల్లా జైలు సూపరింటెండెంట్‌ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలతో మాట్లాడుతూ సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. జైలులో మొత్తం 34 మంది ఖైదీలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ వికాస్, లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సెల్స్, శ్రీకర్ రెడ్డి, నిరేటి వెంకటేష్, సిహెచ్. రాజ్యలక్ష్మి, జిల్లా న్యాయసే వాధికారసంస్థ సిబ్బందిమధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హైడ్రాను ఆహ్వానిస్తున్నాం

- భావితరాల కోసం చెరువులు, నాలాల పరిరక్షణ అవసరమే
- పత్యామ్నాయం చూపకుండా పేదల ఇండ్లు కూల్చొద్దు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

హైడ్రా పేరుతో చెరువులు, నాలాలలో ఉన్న నిర్మాణాలను తొలగిస్తున్న సందర్బంగా పేదలు, మధ్యతరగతి ప్రజానీకం దీనికి సమిధలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చెరువులు, నాలాలు, జలవనరుల సంరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా వ్యవస్థ ఆహ్వానించదగ్గదేనని అన్నారు.ఈ పేరుతో చెరువులు, నాలాల పక్కన ఏండ్లుగా నివసిస్తున్న పేదలకు ప్రత్యామ్నాయం చూపకుండా వారి ఇండ్లను కూల్చొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంతో పాటు పటాన్చెరు, అమీన్పూర్ లలో పేదలు అనేక ఏండ్ల సంవత్సరాల నుండి ఇండ్లు కట్టుకొని ఉన్నారు ఆ ఇండ్లను ఆక్రమణల పేరుతో నోటీసులు ఇచ్చి భయాందోళనలకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఏండ్ల తరబడి అక్కడే నివాసముంటూ కాయకష్టం చేసుకుంటూ బతుకుతున్న పేదలు బజారున పడుతామనే ఆందోళన వ్యక్తం చేశారు. వారిని తక్షణం ఆదుకోవాలని కోరారు. హైడ్రా పేరుతో చెరువులు, నాలాల పక్కన ఆక్రమణలు, ఎఫ్ఎల్, బఫర్ జోన్ల పేరుతో ప్రత్యామ్నాయం చూపకుండా పేదలు, మధ్య తరగతి వారిని బజారుపాలు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిలా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం, జిల్లా కమిటీసభ్యులు యాదగిరి,నాయకులు భూషణం తదితరులు పాల్గొన్నారు.

భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని భేల్ టౌన్షిప్‌లో గల భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు గౌరవం దక్కింది. ఎస్ జీఎఫ్ఐ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన భవన్స్ విద్యార్థులు ఆలియా ఫాతిమా, దివ్య స్నేహిత, శుభాంగ్, వజ్ర చౌదరి నలుగురు విద్యా ర్థులను ఇటీవల నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీ అమూల్య సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ శ్రీవాణి, హెడ్ మిసెస్ భాను మరియు పిఈటివి విభాగం అభినందించారు.



ఖోఖోలో రన్నర్స్‌గా భవన్స్ విద్యార్థులు..

భేల్ టౌన్షిప్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీల్లో భేల్ భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు ఖోఖోలో రన్నర్స్‌గా నిలిచారు. ఎంఈఓ జెమినీ కుమారి విద్యార్థులకు మెడల్స్, మోమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కిరణ్, సాయినిశాంత్ , యశస్, అదివేద్, అభినందన్, యశ్వంత్, సహర్ష్ ప్రణవ్ బిళ్ల, జ్వలిత్, దీక్షిత్, శివరామ్‌లను భవన్స్ పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది అభినం దించారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర విభాగాల్లో సైతం రాణించేందుకు తమ వంతు ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని ప్రిన్సిపాల్ ఉమా శాస్త్రి తెలిపారు.

నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం





నవతెలంగాణ-చౌటకూర్

నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా చౌటకూర్ మండల కేంద్రంలోని సీఎస్ఐ సెంట్రల్ చర్చి ఆవరణలో ఇన్చార్జి గురువులు ఎం రవికుమార్, నవతెలంగాణ మండల రిపోర్టర్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వ హించారు. పురుషోత్తం అనే దాత సుమారు 80 షో చెట్లను ఇప్పించగా.. చర్చి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇన్చార్జి గురువులు మాట్లాడుతూ.. చెట్లు నాటడం వలన ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు. అదేవి ధంగా గ్రామంలో కూడా చెట్లు నాటడం వలన వాయు కాలుష్యాన్ని నివారించే అవకాశం ఉందని.. గ్రామంలో కూ డా ఇలాంటి కార్యక్రమాలు చేయాలన్నా. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆరోగ్యమిత్రుల నిరసన



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన ఆరోగ్య మిత్రలు చేపట్టిన నిరసన శనివారం నాడు కూడా కొనసాగింది. క్యాడర్ మార్పు, జీతాలు పెంపు ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 11 రోజులుగా రోగులకు ఇబ్బంది కలగాకూడదని మానవత దృక్పథంతో విధులు నిర్వహిస్తూనే, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆరోగ్యా మిత్రలు వెంకటరెడ్డి, కోటిలు తెలిపారు. సిద్దిపేటలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ, నిరసన తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని, లేని ఎడల నిరవధిక సమ్మెకు కూడ సమయాత్తమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో బాలు, రవీందర్ రెడ్డి, కాకి రాజు, అంజిరెడ్డి, రాజు, రాజయ్య, లక్ష్మి, రజిత పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
ఆదివారం | 01 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

భవిత జూనియర్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్



నవతెలంగాణ-సదాశివపేట

భవిత జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్రీడానైపుణ్యం పెంపొందించడానికి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 31, సెప్టెంబర్ 1,2 తేదిల్లో స్పోర్ట్స్‌మీట్స్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్ అండ్ కబడ్డి, కోకో, 100 మీటర్స్ రన్నింగ్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులందరూ విద్య, విజ్ఞానం, వినయం, వ్యాయామంతో పాటు క్రీడలు కూడా తప్పకుండా ఆడాలన్నారు. తద్వారా శారీరకంగా దృఢంగా ఉండడంతో పాటు మానసికంగా కూడా ఉత్సాహంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం..



నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం లాంటిదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో న్యాల్కల్ మండలం మెటల్‌కుంట గ్రామానికి చెందిన సంజీవ్‌రెడ్డికి రూ.38,000 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం హయాంలో వైద్యశాలలో ఖర్చైన డబ్బులకు మొత్తం చెల్లించిందన్నారు. అలాగే న్యాల్కల్ మండల నాయకులు రాజేందర్‌రెడ్డి.. ఝరాసంఘం మండలం గుంతమర్పల్లి గ్రామానికి చెందిన నవీన్‌కి రూ.29,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు వెంకటేశం, మాజీ కేతకీ ఆలయ చైర్మెన్ నర్సింహ గౌడ్, వెంకట్‌రెడ్డి, లబ్ధిదారులలు తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు



నవతెలంగాణ-సంగారెడ్డి

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. కాబట్టి పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టొద్దన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



అధ్వానంగా జోగిపేట, చింతకుంట ప్రధాన రహదారి

నవతెలంగాణ-జోగిపేట

జోగుపేట పట్టణం నుంచి చింతకుంట గ్రామం వైపు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా తయారై.. రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పతున్నది. ముఖ్యంగా అన్నాసాగర్ నుంచి చిట్కుల్ చాముండేశ్వరి దేవాలయం సమీపం వరకు రోడ్డు మొత్తం గుంతల మయంగా మారివంది. దాంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతు న్నారు. చింతకుంట గ్రామం వద్ద రెండు మూడు చోట్ల పెద్దపెద్ద గుంతలు పడడంతో వాహనాలు వెళ్ళేందుకు అవస్థలు పడుతున్నారు. వర్షపు నీళ్ళు ఆ గుంతల్లో వచ్చి చేరడంతో రోడ్డు కనబడక వాహనదారులు ప్రమా దాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి



నవతెలంగాణ-పుల్కల్

గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం మండలాధ్యక్షులు జైసింగ్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పట్ల చిన్నచూపు చూస్తున్నదన్నారు. గిరిజనులు చాలీచాలని బతుకులతో కాలం వెలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన తండాల్లో కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాండాల్లోని మంచినీటి ట్యాంకులను శుభ్రపరచడంలో కార్యదర్శిలు నిర్లక్ష్యం చేస్తున్నారని.. శుభ్రం చేయాలని పలు మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. తాండా విద్యార్థులు చదువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్సుల్లేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గిరిజన తాండాల పట్ల ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు నేపథ్యంలో తాండాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి.. ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.



నేటి పెన్షన్ విద్రోహ దినం జయప్రదం చేయండి

నవతెలంగాణ-సంగారెడ్డి

సీపీఎస్ రద్దుచేసి.. పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలనే డిమాండ్‌తో నేడు తలపెట్టిన పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు పిలుపునిచ్చారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబి వద్ద తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ ఐక్యవేదిక పిలుపుమేరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుచరిత, ఎం.విజయలక్ష్మి నాయకులు సూర్యనారాయణ శర్మ బి.కమలాకర్‌రావు, వీణాదరి, సంధ్యారాణి పాల్గొన్నారు.



రుణమాఫీ కోసం కొనసాగుతున్న వివరాల సేకరణ

నవతెలంగాణ-న్యాల్‌కల్

రుణమాఫీ జరగని రైతులకు సంబంధించి కుటుంబ వివరాల సేకరణ ముమ్మరంగా కొనసాగుతున్నదని మండల వ్యవసాయ అధికారి అవినాష్ శర్మ అన్నారు. ప్రత్యేక యాప్‌లో రైతు ఫోటోతో పాటు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామన్నారు. మామిడ్గి గ్రామంలో శనివారం ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. బ్యాంక్ అకౌంట్లు , ఆధార్ కార్డులో పేర్లు తప్పులుంటే 7వ తేదీలోగా రైతులు బ్యాంకు అధికారులను సంప్రదించి సరి చేసుకోవాలని సూచించారు. రుణమాఫీ కాని రైతులు న్యాల్కల్ రైతు వేదిక గ్రీవెన్స్ సెల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ల ఏఈఓలు సాయిలు, సాయికిరణ్ రెడ్డి, నాగేష్ రైతులున్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-కోహిర్

మండలంలోని ముగ్గురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదేశాలతో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ లీడర్ కలీం అందజేశరు. లబ్దిదారులకు రూ.60,000, రూ.15,000, రూ.52,000 చెక్కులను ఎమ్మెల్యే ఆదేశాలతో ఆయన పంపిణీ చేశారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-కంది

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చేరోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగులు ప్రైవేట్ ఆసుపత్రిలకు వెళ్లకుండా చూడాలని, ప్రభుత్వాసుపత్రిలోనే అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నందున ప్రజలు విని యోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అప్రమ త్తంగా ఉండాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ.. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, డయేరియా లాంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ధరణి ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన ఎంక్వయిరీ చేసి ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించాలని తహసీల్దారు విజయలక్ష్మిను ఆదేశించారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు శిఖం భూముల్లో ఆక్రమణలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాటిపై నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీఓ మహేందర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ మల్లయ్య, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'సెక్స్ వర్కర్ హక్కుల గూర్చి' సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, సంగారెడ్డి జి.భవానీ చంద్ర ఆదేశాలతో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఇంచార్జి కార్యదర్శి, న్యాయమూర్తి రాధాకృష్ణ చౌహాన్ నేతృత్వంలో శనివారం సంగారెడ్డిలోని శివ బాంక్వెట్ హాల్‌లో 'సెక్స్ వర్కర్ హక్కుల గూర్చి' అనే అంశంపై జిల్లా స్థాయి న్యాయ సమావేశాన్ని సంగ్రామ్ సంస్థ నిర్వహించింది. ట్రాన్స్, హిజ్రా మహిళా వేశ్య వర్కర్ల కోసం పనిచేస్తున్న ప్రేమ జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రాధాకృష్ణ చౌహాన్ 'బుద్ధదేవ్ కర్మస్కర్ వర్సెస్ వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి' తీర్పు యొక్క ప్రాముఖ్యత, సెక్స్ వర్క్‌లో వ్యక్తుల సంక్షేమం భద్రత కోసం భారత ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కమిటీ సిఫార్సుల గురించి వివరించారు. శాంతి భద్రతల విధివిధానాల్లో విద్య యొక్క ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. వారి ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా శాంతియుత సమాజాన్ని నిర్మించేందుకు న్యాయవాదులు, పోలీసులు సంఘ నాయకులు సహాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సంగారెడ్డి అదనపు పోలీసు సూపరింటెండెంట్ సంజీవరావు మాట్లాడుతూ.. వేశ్య వృత్తి యుగయుగాలుగా కొనసాగు తోంద న్నారు. ఈ వృత్తిలో ఉన్న ట్రాన్స్ హిజ్రా మహి ళలు నెమ్మదిగా ఇతర జీవనోపాధి మారడానికి సహకరిస్తామని, సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామని వివరించారు. జిల్లా మహిళా శిశు శాఖ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ ట్రాన్స్/హిజ్రాల సంక్షేమం కోసం తగినంత కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రేమ జ్యోతి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అవంతిక తంగెళ్ల మాట్లాడుతూ, నేషనల్ నెట్‌వర్క్ ఆఫ్ సెక్స్ వర్కర్స్‌తో తన మెంటర్ షిప్ సమయంలో తాను చాలా నేర్చుకున్నానని, అలాగే ఒక వేశ్య నుంచి సంగ్రామ్ సంస్థ వ్యవస్థాపకురాలు కావడానికి తాను నాయకత్వం వహించి, ఇతర జీవనోపాధి శిక్షణల కోసం పనిచేస్తున్నానని వివరించింది. ఈ సమావేశంలో పోలీసు అధికారులు, విద్యాశాఖ, డీఎంఅండ్‌హెచ్‌ఓ, పౌరసరఫరాల అధికారులు, సఖి సెంటర్ కౌన్సెలర్, 70 మందికి పైగా ట్రాన్స్‌జెండర్ హిజ్రా ఎంఎస్ఎం వ్యక్తులు హాజరయ్యారు.

అధికారులకు రివార్డ్ అందించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

పోక్సో, హత్యా ప్రయత్నం, దారి దోపిడి కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ చెన్నూరి రూపేష్ శనివారం రోజున రివార్డులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన పోక్సో, హత్యా ప్రయత్నం దారి దోపిడి వంటి వివిధ కేసుల్లో సాక్ష్యులను, బాధితులను గైడ్ చేస్తూ, సరైన రీతిలో కోర్టుకు హాజరు పరచడం, సరైన పద్ధతిలో ట్రయల్ జరిగే విధంగా చూసి అసలు నిందితులు తప్పించుకోకుండా న్యాయ స్థానం ముందు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులు కోర్టు లైజ నింగ్ అధికారి, కోర్టు డ్యూటి అధికారులకు, పోక్సో కేసులలో బాధిత మహిళలకు మెడికల్, లీగల్ సేవ లను అందించిన భరోసా సిబ్బందిని అభినందించి రివార్డ్‌లు అంద జేశారు. రివార్డ్‌లు అందుకున్న వారిలో కే.సత్యనారాయణ, కోర్టు లైజనింగ్ అధికారి, కోర్టు డ్యూటి అధికారులు వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టే బుల్ విఠల్, చందూరి రాజశేఖర్, కృష్ణ కానిస్టేబుల్ మహేందర్, కిషన్ సింగ్, యాదుల్, భరోసా సిబ్బంది దేవలక్ష్మి ఉషా రాణి, శాలిని, సౌజన్య, మహేశ్వరి ఉన్నారు.

దెబ్బతిన్న రోడ్లు.. వాహనదారులకు పాట్లు



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలకు జహీరాబాద్-బీదర్, అల్లాదుర్గ్-మెటల్‌కుంట, చాల్కి-చీకుర్తి, న్యాల్కల్ -డప్పుర్ ప్రధాన రోడ్లు పూర్తిగా ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడాయి. దాంతో వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగించాల్సి వస్తోంది. అధిక లోడ్లతో ఇసుక లారీల వెళ్లడంతోనే రోడ్లు ధ్వంసమవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. మండలంలోని చాలా రోడ్ల పరిస్థితి ఇదే విధంగా ఉన్నదని ఆరోపిస్తున్నారు. నిత్యం ప్రభుత్వ అధికారులు ఈ రోడ్లగుండానే వెళ్తున్నా.. చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. అంతేకాకుండా రోడ్లకు ఇరువైపులా ముళ్ల పొదలు పెరిగి.. రోడ్లు కనిపించడం లేదన్నారు. కాబట్టి వెంటనే సంబంధిత అధికారులు స్పందించి.. రోడ్లు బాగు చేయించాలని కోరుతున్నారు. రోడ్డు పక్కనే ముళ్ళ పొదలు పెరగడంతో ఈదురుగా వచ్చే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కొనసాగుతున్న రైతు రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ



నవతెలంగాణ-కోహీర్

రేషన్‌కార్డు లేక రుణమాఫీ జరగని రైతులకు సంబంధించి కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండలంలో చురుగ్గా సాగుతున్నదని మండల వ్యవసాయ అధికారులు తెలిపారు.మండలంలోని మనియార్‌పల్లి, బిలాల్‌పూర్, సజ్జాపూర్ గ్రామాల్లో వ్యవసాయ సంచాలకులు బిక్షపతి శనివారం తనిఖీ చేసి కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు రెండు గ్రామాలను ఎంపిక చేసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని..రైతులు కూడా అధికారులకు సహకరించాలన్నారు.షెడ్యూల్ ప్రకారం గ్రామానికి రాలేకపోయిన రైతులు తర్వాత రోజు వేరే గ్రామంలో కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోవచ్చు అని తెలిపారు. అలాగే 2 లక్షల పైబడిన మొత్తాన్ని ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ చేసిన తర్వాత నగదును బ్యాంక్ లలో చెల్లించాలన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులును జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ జిల్లా విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు సెప్టెంబర్ 3,4 తేదీల్లో సంగారెడ్డిలో నిర్వహి స్తున్నట్టు తెలిపారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సవాలు విద్యార్థులు వ్యతిరేక విధానాలపై సమాజంలో వస్తున్న మార్పుల పై సమాజ అభివృద్ధికై ఉపయోగపడే విధంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తు న్నామన్నారు. విద్యావేత్తలు సామాజిక వేతలు మేధావులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వం పాల్గొని తరగతులను బోధిస్తారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుకూలంగా కాస్మెటిక్ మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.కొత్త వార్డెన్ పోస్టుల ను నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యార్థి సంఘం ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటానికి పదును పెట్టేందుకు జరుగుతున్న విద్యార్థుల శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ.రాజేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు వాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ హరీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

- వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 276155కు సమాచారం ఇవ్వండి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

రానున్న 48 గంటల్లో జిల్లాలో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యా లయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08455 276155 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కంట్రోల్ రూమ్ నిరంతరం 24/7 పని చేస్తుందని, కంట్రోల్ రూమ్ ద్వారా సమాచార సేకరణ కోసం ప్రత్యేకంగా బృందా లను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనట్టు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏ సమయంలోనైనా ప్రజలు ఫోన్ ద్వారా కంట్రోల్ రూంకు సమాచారం తెలుప వచ్చని సూచించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టేలా ఆయా శాఖల అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశామని తెలిపారు.

ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.1 కోటి 30 లక్షల నిధుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో రూ.1 కోటి 30 లక్షల నిధులతో చేపట్టనున్న హిందూ, ముస్లిం, క్రైస్తవ స్మశాన వాటికల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్‌తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాటాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో స్మశాన వాటిక పరారీ గోడ నిర్మాణ పనులకు నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. అభివృద్ధి పనులు చేపట్టే క్రమంలో అసెంబ్లీ ఎన్నికలు రావడం తో, పనులు ఆలస్యం అయ్యాయన్నారు. ప్రహరీ గోడ నిర్మాణ పనుల ను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. రాజకీయాలకతీతంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.కార్యక్రమంలోమాజీఎంపీపీ యాదగిరియాదవ్‌తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

రానున్న రెండ్రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని.. ఈ నేపథ్యంలో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసిన దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో, మట్టి మిద్దెలలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెరువులు, వాగులు, కుంటల్లోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఎవరెస్టు పరిశ్రమ కాలుష్యాన్ని అరికట్టాలి

- పీసీబీ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి
- పాదయాత్ర ద్వారా కోనాపూర్ యువకుల డిమాండ్
- పాదయాత్రకు సంఘీభావం తెలిపిన డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-సదాశివపేట


ఎవరెస్టు పరిశ్రమ నుంచి వస్తున్న కాలుష్యాన్ని అరికట్టాలని.. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారుల తీరును నిరసిస్తూ కోనాపూర్ గ్రామానికి చెందిన యువకులు కన్నసాయి పాదయాత్ర చేపట్టి.. శనివారం సదాశివపేటకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ పాదయాత్రకు డీవైఎఫ్ఐ పూర్తి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా ఎవరెస్టు పరిశ్రమ యజమాన్యం అక్రమంగా అన్యాయంగా అరూర్, కోనాపూర్, గోపులారం గ్రామాలకు సంబంధించి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. నిబంధన విరుద్ధంగా వ్యర్థ జలాలను కాలువల ద్వారా ఆయా గ్రామాల్లోకి వదులుతున్నదని.. దాంతో ఇక్కడ ఉండే ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారు. వ్యవసాయ భూములు కూడా పంటలు పండకుండా బీడు భూములుగా మారుతున్నాయన్నారు. ఇక్కడి నీరు మంజీరా జలాలతో కలవడంతో మంజీరాకు సంబంధించిన వాటర్ కూడా మొత్తం కలుషితమవుతున్నదన్నారు. ఈ విషయాన్ని గత కొన్ని రోజులుగా అనేక ప్రజా సంఘాల ద్వారా అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడం చాలా విడ్డూరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్రమత్తులో నుంచి మేలుకొని ప్రజలను కాలుష్య బారి నుండి రక్షించాలని కోరారు.పాదయాత్ర నిర్వ హిస్తున్న కన్నా సాయిని అభినందించారు. ఈ పాదయాత్రను విజయవంతం కోసం డీవైఎఫ్ఐ కూడా కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం శ్రీకాంత్ పాదయాత్ర బృందం నాయకులు కన్న సాయి అదే విధంగా పట్టణ డీవైఎఫ్ఐ నాయకులు షాలోమ్, చరణ్, శ్రీకాంత్, మధు, సాయికిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో ఓటర్ సర్వేలు..

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఓటర్ల సవరణ కోసం కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు, బీఎల్వోలు ఓటర్ల సర్వే ముమ్మ రం చేశారు. మండలంలోని రేజింతల్, ఖలీలపూర్ గ్రామాల్లో బీఎల్‌ఓలు ఆర్ఐ శ్యామ్‌రావు ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ తిరుగుతూ..ఓటర్ లి స్టులను పరిశీలించారు. మార్పులు చే ర్పులతో పాటు.. తొలగింపులు చేస్తున్నారు.



నేటి నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి

కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సంగారెడ్డిలో నేడు (ఆదివారం) చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు టీ. సాయిలు పిలుపునిచ్చారు. మం డలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలిరా వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అనురాధ, మునేష్, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా జిల్లా యువజన క్రీడల అధికారి

నవతెలంగాణ-నార్సింగి



రాష్ట్రంలో పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన అనంతరం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లో ప్రభుత్వ అధికారిక, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా నార్సింగి మండలానికి ప్రత్యేక అధికారిగా సివిల్ సప్లైస్ అధికారి చిక్కం బాబూరావు బాధ్యతలు నిర్వర్తించారు. శనివారం బాబూరావు స్థానంలో జిల్లా యువజన క్రీడల అధికారి వై దామోదర్ రెడ్డి స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిగా పదవీ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఇంచార్జీ ఎంపిడిఓ చిన్నా రెడ్డి, తదితరులతో కార్యక్రమాల స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం దామోదర్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అన్ని రంగాలలో మండలానికి అగ్ర స్థానంలో నిలపడానికి ప్రయత్నిస్తానన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయం, సహకారంతోనే అధి సాధ్యపడుతుందని, అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ షేక్ సయీద్, ఏపీఓ రాజేశ్వర్ గౌడ్ ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం

నవతెలంగాణ - నిజాంపేట



మండల టీఆర్టిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా సిద్దుల మహేశ్వర్‌ను ఎన్నుకోవడం జరిగిందని. టీఆర్టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ఐలయ్య తెలిపారు. సి పి ఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండుతో టిజితఈజెఏసిగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కర్షక, కార్మిక సంఘాలన్నీ సంయుక్తంగా నిర్వహిస్తున్న పెన్షన్ విద్రోహ దినం (సెప్టెంబర్-1)ని విజయవంతం చేయాలని కోరారు. సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ఓ పి ఎస్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మెదక్ పట్టణ కేంద్రంలో జరిగే పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపుప్రధాన కార్యదర్శి దేశపతి మోహన్ శర్మ మండల అధ్యక్షులు నవీన్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు

వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-పాపన్నపేట



భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగే అవకాశం ఉందన్నారు. మంజీరా పరివాహక ప్రాంత ప్రజలు నదికి వరద వచ్చే అవకాశం ఉన్నందున రైతులు, మత్స్యకారులు, పశువులకాపరులు నదిలోకి వెళ్ళవద్దని పేర్కొన్నారు. వనదుర్గా ప్రాజెక్టుకు వరద వచ్చే అవకాశం ఉన్నందున ఏడుపాయలకు వచ్చే భక్తులు అటువైపు వెళ్ళవద్దని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే పాపన్నపేట ఎస్సై 8712657920 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

నవతెలంగాణ-చిలిపిచేడ్



సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని నర్సాపూర్ ఎమ్మెల్యే అన్నారు. శనివారం చిలిపి చెడు రైతు వేదికలో 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అంద జేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ చెక్కులు నిరుపేదలకు వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వీరస్వామి, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ సాధారణమే

నవతెలంగాణ -కౌడిపల్లి



ప్రభుత్వ ఉద్యోగంలో పదవి విరమణ సర్వసాధారణమేనని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న కిష్టయ్య పదవీ విరమణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని నీలిమ మాట్లాడుతూ కిష్టయ్య సేవలు గత 40 సంవత్సరాలుగా విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించారని ఆమె తెలిపారు. ప్రస్తుతం వంట మనుషులు గ్యాస్ పొయ్యి మీద అందుతున్నారని కానీ గత 20 సంవత్సరాల క్రితం కట్టెల పొయ్యితో చాలా ఇబ్బందులు పడుకుంటూ వంటచేసి విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించారని ఆయనను అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగంలో జాబ్ వచ్చినప్పుడే రిటైర్మెంట్ కూడా రాసి పెడతారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయరాజ్, ఉపాధ్యాయులు దుర్గయ్య సత్తా గౌడ్, గేమ్ సింగ్ నరేందర్, రాజేశ్వరి ,మంజుల, వినోద, పి ఈ టి పోనీల్ కుమార్ ఏఎన్ఎం వెన్నెల బంధుమిత్రుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వీధిలైటు ఫినిషింగ్ వైరు అందజేసిన యువకుడు

నవతెలంగాణ-కౌడిపల్లి



వీధిలైట్లను ఫినిషింగ్ వైర్‌ను గ్రామపంచాయతీకి అందజేసిన యువకుడు శేరి గొల్ల రవికుమార్ యాదవ్‌ను గ్రామస్తులు అభినందించారు. శనివారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన శేరి గొల్ల రవికుమార్ యాదవ్ కొంతకలంగా హైదరాబాదులో స్థిరపడ్డాడు. సొంత గ్రామానికి రాగా వీధిలైట్లు రాకపోవడంతో గమనించిన రవికుమార్ గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రసాద్‌కు 35 ఎల్ఈడి లైట్లు 2.5 వైర్ మీటర్ల బిండ ను అందజేశారు. గ్రామంలో వర్షాకాలంలో మురికి కాలువల శుభ్రం కోసం దోమల మందు, గడ్డి మందు, పిచికారి చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామానికి వస్తున్నప్పుడు అంధకారంలో కనబడడంతో వెయ్యి మీటర్ల కేబుల్ వైరు ఇచ్చామని తెలిపారు. దాదాపు ఇప్పటి వరకు లక్ష ఇరవై రూపాయలు గ్రామాభివృద్ధికి తన వంతు సాయం చేశానని ఆయన తెలిపారు.

ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో శనివారం రెవెన్యూ అధికారుల సమక్షంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా దళితులను అంటరాని వారు అని అన్నట్లయితే అట్రాసిటీ కేసులు నమోదు చేస్తామన్నారు. హొటల్లో రెండు గ్లాసుల పద్ధతి ఆచరించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి సోదర భావంతో ఉండాలని వినాయక చవితి పండగను కులమత బేధాలు లేకుండా అందరూ సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్ గౌడ్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, దయాకర్, సిద్ధ రాములు, మాజీ సర్పంచ్ అనిల్ కుమార్, అక్కల దుబ్బరాజు, ధర్మారెడ్డి, రాజేశం, జనగామ రాజేందర్, నందు, పెంటయ్య, మహిపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

- జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ 1వ తేది నుంచి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తం గా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖకు సహకరించాలన్నారు.

గుడిసె వాసులకు టార్పాలిన్ కవర్ల అందజేత

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కాసింపూర్ తాండలో గుడిసెలలో నివసించే పేదవారికి మండల యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ చందర్ టార్పాలిన్ కవర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా బంజారా తండాలలో ఉన్న నిరుపేదలు గుడిసెల పైన కప్పుకోవడానికి టార్పాలిన్ కవర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావును స్ఫూర్తి గా తీసుకొని తాను సంపాదించే దాంట్లో కొంత పేదలకు టార్పాలిన్ కవర్ల రూపంలో అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ విట్టల్, లౌడియ సేవ, లౌడియా శ్రీను, ధరావత్ గోపియా, ధరావత్ పంతుల్య, ధరావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రానికి చెందిన చెరివిరాల శ్రీనివాస్ కాలయ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ గత నాలుగు రోజుల క్రితం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ మృతుని కూతురు పేరుమీద రూ. 10 వేలను ఫిక్స్ డిపాజిట్ చేస్తానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి చెందడంతో అతని ఇద్దరు కూతుర్లు అనాధలుగా మిగిలారని చాలా బాధగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చికోటి వెంకటేశం, జెడ్ చెరువు రాజు, చల్మేటి ప్రసాద్, ధనంజయ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలదించాలి

- ఆస్పత్రుల్లో మందుల కొరత రానివ్వొద్దు
- కొల్చారం పిహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- ఆరోగ్యశాఖ సిబ్బంది గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం



నవతెలంగాణ- కొల్చారం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా చూడాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కలెక్టర్ వచ్చిన సమయంలో ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, ఫార్మసిస్టు రజిత, ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్ లు అనుమతి లేకుండా విధులకు హాజరు కాకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందజేస్తున్న చికిత్స వివరాలను సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. ఆస్పత్రిలోని ఫార్మసీ గదిని పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రిలో నిల్వ ఉన్న మందుల వివరాలను ఫార్మసిస్టును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు రక్తహీనత రాకుండా ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్లు, సిరప్ లు ఇవ్వాలని, పిల్లల ఎదుగుదల ఉండేలా మంచి ఆహారం ఇచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. సెప్టెంబర్ నెలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం కొల్చారం గ్రామంలోని వీధుల గుండా పర్యటించిన కలెక్టర్ పరిసరాల పరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాల దృష్ట్యా పారిశుద్ధ్య నివారణపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగుచర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో కృష్ణవేణికి, తహసీల్దార్ గఫ్ఫార్, ఎంపీహెచ్ఓ మదన్మోహన్, ఫార్మసిస్ట్ సరిత, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, ఉన్నారు.

ఆస్పత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య బృందం

- ముందస్తు సమాచారంతో మూసుకున్న ఆర్ఎంపి, పిఎంపీలు
- నామమాత్రపు తనిఖీలు..
- అధికారులే ముందస్తు సమాచారం ఇచ్చినట్లు అనుమానం



నవతెలంగాణ-పాపన్నపేట

మండలంలోని ఆస్పత్రులను జిల్లా వైద్య బృందం శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రథమ చికిత్స కేంద్రాలలో ప్రాథమిక వైద్యాన్ని మాత్రమే అందించాలి, కానీ పాపన్నపేట మండల పరిధిలోని పలు ప్రాథమిక చికిత్స కేంద్రాలలో ఆర్ఎంపీలు, పీఎంపీలు ఇష్టానుసారంగా యాంటీబయటిక్స్, స్టిరైడ్స్ వాడి రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు అందడంతో శనివారం ఉదయమే జిల్లా వైద్య బృందం ఆస్పత్రులలో తనిఖీలు చేపట్టారు. వైద్య బృందం తనిఖీలకు వస్తున్న విషయం ఆర్.ఎం.పి ,,పి.ఎం.పి లకు రహస్య సమాచారం అందడంతో ఆర్ఎంపి, పిఎంపీలు ప్రాక్టీస్ కేంద్రాలన్నీ మూసుకున్నారు. జిల్లా వైద్య బృందం పాపన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్‌లో తనిఖీలు నిర్వహించిన అనంతరం నార్సింగికి వెళ్లారు. నార్సింగిలో అన్ని కేంద్రాలు మూసివేయడంతో అధికారులు ఏమి చేయలేక సాయంత్రం వరకు వేచి ఉండి వెనుతిరిగారు. జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ రమా, డిపిఎమ్ఓ. కోట.సి హెచ్ ఓ చందర్ సిబ్బంది రాజశ్రీ, క్రాంతి, శ్రీనివాస్ రెడ్డిలు పలు రక్తపరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ అనవసరమైన యాంటిబటిక్స్,, సిరాయిడ్స్ వాడకూడదన్నారు. విష జ్వరాలు విజృంభిస్తున్న సమయంలో కేంద్రాలలో బెడ్స్ ఏర్పాటు చేసుకొని సెలాన్‌లు ఎక్కించడమే కాకుండా రకరకాల మందులు వాడి, ప్రాణాలకు ముప్పు తేవద్దన్నారు. ప్రైమరీ స్టేజీలోనే క్వాలిఫైడ్ డాక్టర్ దగ్గరికి పంపాలని సూచించారు. ఇష్టానుసారంగా ట్రీట్మెంట్ చేసి ప్రాణం పోయే దశలో ఇతర హాస్పిటల్‌కు రెఫర్ చేయడం వల్ల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఇష్టానుసారంగా ట్రీట్మెంట్ చేస్తున్న ఆర్ఎంపి, పి ఎంపిలపై శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు.

చికోడ్‌లో ఇంటింటా జ్వరం సర్వే

మండల పరిధిలోని చీకోడ్ లో డెంగ్యూ జ్వరంతో వర్ష హర్షిత్ (11) ఐదవ తరగతి విద్యార్థి మరణించిన విషయం పాఠకులకు విదితమే. శనివారం మండల వైద్య బృందం చికోడులో ఇంటింటా జ్వరం సర్వే నిర్వహించినట్లు. సిహెచ్ ఓ చందర్ తెలిపారు. డెంగ్యూ జ్వరాలు తగ్గుముఖం పట్టా యన్నారు. విష జ్వరాలకు సంబంధించిన మందులు అన్నీ కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామస్తులు ఎవరు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు.

ఉత్తమ సేవలందించిన ఉద్యోగికి శాశ్వత గుర్తింపు

- ఉపాధ్యాయుడి పదవీ విరమణ సభలో డీఈఓ రాధాకిషన్



నవతెలంగాణ-తూప్రాన్

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగిని శాశ్వతంగా ప్రతి ఒక్కరూ గుర్తించుకుంటారని డీఈఓ రాధాకిషన్ అన్నారు. తూప్రాన్ మండలం పోతరాజు పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ములుగు మధుసూదన్ రావు పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ రాధాకిషన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మధుసూదన్ రావు పోతరాజు పల్లి ప్రభుత్వ పాఠశాల జిల్లాలోనే అద్భుతమైన పాఠశాలగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో ఉద్యోగ విరమణ పొందడం సర్వసాధారమని, వారు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయన్నారు. వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు మధుసూదన్ రావును సన్మానించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు బుచ్చానాయక్, నీలకంఠం, ఇస్లాంపూర్ ప్రధానోపాధ్యాయులు సత్యం, లక్ష్మణ్, శ్రీనివాస్, అశోక్ గాంధీ, హరిరంజన్ శర్మ వివిధ యూనియన్ల నాయకులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయినిలు, తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడి టీచర్ల పదవీ విరమణ

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని వంజరి సంఘంలో శనివారం పదవీ విరమణ పొందుతున్న సుగుణమ్మ, సీతారామలక్ష్మి, లక్ష్మీబాయిలను ఇద్దరు ఆయమ్మలను ఐసీడీసీ సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్‌ల ఆధ్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న సుగుణమ్మను పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, ఆమె కుటుంబ సభ్యులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ చిన్ననాటి నుంచి మంచి విద్యను అందించిన అంగన్వాడీ టీచర్లు పదవీ విరమణ పొందడం బాధాకరమన్నారు. మూడు సంవత్సరాల చిన్న పిల్లలను సంరక్షించాలంటే ఎంతో కష్టమైన పని అన్నారు. వారు నేర్పిన విద్యాబుద్ధులే మమ్మల్ని ఒక స్థాయిలో ఉంచారని వారిని సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో, అంగన్వాడి టీచర్లు అరుణ, దుర్గేశ్వరి, రేణుక, మణెమ్మ, పద్మ, మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, పంజా మహేందర్, తమ్మలి రమేష్, వై.వెంకటేశం, పంచాంగం రమణ, శివప్రసాద్, సామల మహేష్, తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, ధనుంజయ, శ్రీనివాస్ గౌడ్, వెంకట్, భూమా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల పెంపకంపై మున్సిపల్ చైర్ పర్సన్ వివరణ

- చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలో గత కొన్ని రోజులుగా పెరిగిన ఇంటి పన్నులు తగ్గించాలని బిఆర్ఎస్ నాయకులు చేసిన వినతులపై మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహినుద్దీన్‌లు స్పందించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తూప్రాన్ మున్సిపాలిటీలో 2021 సంవత్స రంలోనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం భువన్ సర్వే నిర్వహించి ఇంటి పన్నులను జియో ట్యాగింగ్, ఇంటి కొలతలు, వాడకం మొదలగునవి అప్డేట్ చేశారన్నారు. గత ప్రభుత్వ ఆదేశాలను పురస్కరించుకొని 2021 స.లోనే అప్డేట్ అయినవి.కానీ కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఇంటి పన్నులు అప్డేట్ కాలేద న్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మిగిలిపోయిన అసెస్మెంట్ లకు ఇంటి పన్నులు అప్డేట్ చేశామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పన్నుల విషయంలో, ఏమైనా అపోహలు, అభ్యంతరాలు ఉన్నచో నేరుగా మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసి లిఖితపూర్వకంగా దరఖాస్తును సమర్పించాలన్నారు. అధికారులు దరఖాస్తులను పరిశీలిం చి, వాటిలో ఏమైనా లోపాలు ఉంటే, పన్నులను సరిచే స్తామని మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ తెలిపారు.

పిచ్చి మొక్కలను తొలగించిన పారిశుద్ధ్య కార్మికులు

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ఆబోతు పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రక్కన ఉన్న పిచ్చి మొక్కలను, పచ్చి గడ్డిని తొలగించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ ల ఆదేశాల మేరకు శనివారం పారిశుద్ధ్య కార్మికులు పిచ్చి మొక్కలను తొలగించారు.

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ కార్యాలయంలో 9391942254 కంట్రోల్ రూం ఏర్పాటు
- మండల స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక నేపథ్యంలో జిల్లాకి రెడ్ అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు పనిచేసే చోట కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలన్నారు. మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని అత్యవసర సేవలకు స్పందించి ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వర్షాలు, వరదలు సంభవించినప్పుడు లో లెవల్ కల్వర్టులు, నీరు చేరిన రహదారులు, దాటకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను గుర్తించి ప్రజలు నివాసం ఉండకుండా తరలింపు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ కార్యదర్శులు అప్రమత్తంగా అంటూ ఎప్పటికప్పుడు తనకు నివేదికలు అందించాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో అత్యవసర సమయాలలో వినియోగించుకునే విధంగా గజఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఏదేని అత్యవసర సేవలకు కంట్రోల్ రూము (9391942254) నంబర్లకు కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిపిఓ యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు లేని రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే

- వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి

నవతెలంగాణ-వెల్దుర్తి



రెండు లక్షల రూపాయల రుణమాఫీ కానీ రేషన్ కార్డులో లేని కుటుంబ సభ్యుల వివరాలను నిర్ధారణ చేయడం జరిగిందని కౌడిపల్లి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి తెలిపారు. శనివారం మాసాయిపేట మండల పరిధిలో కొప్పులపల్లి, రామంతపూర్, అచ్చంపేట, గ్రామాల్లో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగిందన్నారు. ఈ నివేదికలను పై అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. అప్లోడ్ చేసిన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించి రుణమాఫీ జరగడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వందన, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రజిత, రేవతి, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ కానీ రైతులు నోడల్ అధికారిని సంప్రదించాలి



నవతెలంగాణ-టేక్మాల్

మండల వ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు నోడల్ ఆఫీసర్ ను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బ్యాంకులో ఏవైనా తప్పులు ఉంటే నోడల్ అధికారులు సరి చేస్తారని ఆయన అన్నారు. రుణమాఫీ విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగే విధంగా గ్రామస్థాయిలో కుటుంబ నిర్ధారణ సర్వే కొనసాగుతుందని ఈ నెల ఏడవ తేదీ వరకు ఎడిట్ ఆప్షన్ ఉన్నందున రైతులు తమ రుణమాఫీ విషయంలో నోడల్ అధికారులను సంప్రదించాలని సూచించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

నవతెలంగాణ-టేక్మాల్



ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరని టేక్మాల్ తహశీల్దార్ తులసీరామ్ అన్నారు. శనివారం టేక్మాల్ ప్రజా పరిషత్ కార్యాలయంలో పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ యూసుఫ్ పదవీ విరమణ పొందగా ఎంపీడీవో రియాజ్ దీన్, తహశీల్దార్ తులసిరాం, మాజీ ఎంపీపీ చింతా స్వప్నతోపాటు ప్రజాప్రతినిధులు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ప్రజాప్రతినిధులు అధికారులు చేసిన సేవలను కొనియాడారు. ప్రజలకు చేసిన సేవ నిరంతరం గుర్తుంటుందని పదవి విరమణ సహజమని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కిషోర్, అల్లాదుర్గ ఇన్చార్జీ ఎంపీడీవో శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప , అధికారులు , నాయకులు యంఏ సలీం, భాస్కర్, చింతా రవి, షేక్ మహజర్, అంజయ్య, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జైన దేవాలయాన్ని సందర్శించిన జస్టిస్ విమ్లా జైన్

నవతెలంగాణ- కొల్చారం

మధ్యప్రదేశ్, జబల్ పూర్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ విమ్లా జైన్ తమ కుటుంబసభ్యుల తో కలిసి శనివారం మండల కేంద్రం కొల్చారంలోని జైనదేవాలయాన్ని సందర్శించి పార్శ్వనాథున్ని దర్శించుకున్నారు. అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఆమె వెంట ఆలయ నిర్వాహకులు, ఎస్సై మహమ్మద్ గౌస్ ఉన్నారు.



దాచారంలో రైతు రుణమాఫీ సర్వే

- ఏఈవో జ్యోతి ఆధ్వర్యంలో వివరాల సేకరణ



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

రేషన్ కార్డు లేదని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని ఏఈఓ జ్యోతి అన్నారు. శనివారం గజ్వేల్ మండలం దాచారంలో రేషన్ కార్డు లేని రైతు కుటుంబాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీ కోసం రేషన్ కార్డులలో లేని రైతులను గుర్తించే పనిని ప్రభుత్వం మొదలుపెట్టిందన్నారు. ఇందుకు అన్ని రకాల చర్యలు చేపట్టి అధికారుల ద్వారా సర్వే చేయిస్తుందన్నారు. రైతులు సమస్యలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు రెండు లక్షల వరకు రుణమాఫీ ఉన్నవారు ఒక నెల వరకు అందరికీ రుణమాఫీ అవుతుందని హామీ ఇచ్చారు. కొంతమందికి రేషన్ కార్డు లేనందున ఆలస్యం అవుతుందని ఆమె స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, వల్లపు నర్సింలు, గోపాల్ రెడ్డి, కనకరాజు, జూపల్లి సురేష్, వల్లపు యాదగిరి, కుమారస్వామి, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ -ములుగు



సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొత్తూరు గ్రామ బీఆర్ఎస్ నాయకులు సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తుంకుట నర్సిరెడ్డి ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ బాల మల్లేష్, పరుపుని అశోక్ తోపాటు 100 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, ములుగు మండల మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి తో పాటు తదితరులున్నారు

మున్సిపల్ కమిషనర్‌గా అశ్రిత్ కుమార్

నవ తెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా కల్వకుర్తి నుంచి బదిలీపై వచ్చిన అశ్రిత్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఫ్రీజర్లను అందించిన మంత్రి పొన్నం

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తన సొంత ఖర్చులతో రెండు బాడీ ఫ్రీజర్లను అందించారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య తెలిపారు. అక్కన్నపేట మండల పరిధిలోని గ్రామాల్లో ఎవరైనా చనిపోతే, దూర ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు చివరి చూపు చూసుకునే పరిస్థితి ఉండేది కాదన్నారు. దీన్ని గమనించిన మంత్రి పొన్నం ప్రభాకర్ చనిపోయిన వారి బాడిని రెండు రోజులైనా భద్రపరుచుకునేందుకు ఫ్రీజర్లను అందించారు. పొన్నం సత్తయ్య, పెద్ది వసంతా గౌడ్ జ్ఞాపకార్థం వీటిని అందించారని తెలియజేశారు. ఇందులో ఒకటి అంతకపేట గ్రామంలో ఉంటుందని, మరొకటి రామవరంలో ఉంటుందన్నారు. ఈ ఫ్రీజర్లను మండలంలోని ఏ గ్రామంలో ఉన్న ప్రజలైన ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. అడగగానే ఫ్రీజర్లను అందించినందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మండల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

బిగ్ బాస్‌లోకి సిద్దిపేట బిడ్డ

నవ తెలంగాణ-సిద్దిపేట



నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన బేతిగంటి నవీన్ గౌడ్ (అభయ్) సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్న బిగ్ బాస్ 8 సీజన్‌లో పాల్గొననున్నాడు. ప్రస్తుతం సిద్దిపేట పట్టణంలోని కుశాల్ నగర్ లో తల్లి వసంతతో కలిసి ఉంటున్నాడు. హైదరాబాద్ ఐసిఐసిఐ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ, సినిమాల పైన ఉన్న ఆసక్తితో పెళ్లిచూపులు సినిమాతో తన కెరీర్ స్టార్ట్ చేశాడు. రామన్న యూత్ సినిమాను స్వీయ దర్శకత్వంలో, నటించి సినిమాను గత సంవత్సరం సెప్టెంబర్ 15న విడుదల చేశారు. ప్రస్తుతం బిగ్ బాస్ 8 సీజన్ కు ఎంపికయ్యాడు.

పిఆర్టియు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-తొగుట



నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని మండల అధ్యక్షులుగా పుల్లగూర్ల రామ చంద్రారెడ్డి తెలిపారు. శనివారం గుడి కందుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు తొగుట మండల శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. అధ్యక్షులుగా లిపుల్లగూర్ల రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బత్తుల సురేందర్ రెడ్డి వారితోపాటు నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరిగినదని చెప్పారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఉపా ధ్యాయుల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేసే పరిష్కారం చేయడానికి కృషి చేస్తామన్నారు.

ద్వాదశ ప్రసాదలతో కావడి ద్వారా శోభాయాత్ర

నవ తెలంగాణ-సిద్దిపేట



శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా శ్రీ పార్వతి మాత దేవాలయం నుంచి వైశ్య భవనం వరకు ద్వాదశ ప్రసాదములతో కావడి ద్వారా శోభాయాత్ర నిర్వహించినట్లు మాజీ టీటీడీ బోర్డు మెంబర్ మురంశెట్టి రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శోభయాత్ర మేరు శ్రీ చక్ర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకము, రుద్రము, పూజలు జరిపించి ద్వాదశ ప్రసాదములు కావడి ద్వారా సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూర శ్రీనివాస్, పయ్యావుల ఎల్లం, శ్రీరామ్ శ్రీనివాస్, గరిపెల్లి శ్రీనివాస్, చకిలం విజయశాంతి , చింత రాజని, సంధ్య, గట్టు పద్మ, అరుణ, శ్రీదేవి, సరళ, సరోజ, గంధ స్వప్న దొంతుల జ్యోతి, స్వప్న శ్రీ, చకిలం వినోద, సోమ మంజుల పాల్గొన్నారు.

వికసించిన బ్రహ్మ కమలం

నవతెలంగాణ -నంగునూరు



శ్రావణమాసం శుక్రవారం రాత్రి సమయంలో వికసించే బ్రహ్మ కమలం మండలంలోని సిద్దన్నపేట గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు సంగు రామకృష్ణ ఇంట్లో వికసించింది. శనివారం చుట్టు ప్రక్కన వాళ్ళు వచ్చి చూసి వెళ్తున్నారు.

శ్రీ గంగాభవానీ దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తా

- కె.వి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల వంశీధర్ రావు

నవ తెలంగాణ-సిద్దిపేట



శ్రీ గంగాధర సహిత గంగాభవాని దేవాలయ అభివృద్ధికి తనవంతుగా సహకారం అందిస్తామని కె.వి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు. శనివారం గంగాభవాని దేవాలయంలో గత మూడు రోజులుగా దత్తాత్రేయస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామి, సంతాన నాగేంద్రసహిత నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా వంశీధర్ రావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు. నూతన విగ్రహాల ప్రతిష్ఠకు తనను పిలిచిన గంగపుత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు రాజయ్య, మల్లేశం, అశోక్, శ్రీనివాస్, శ్రీనాథ్, సురేందర్, చందర్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు చేయాలి

నవతెలంగాణ-మర్కుక్



బీజేపీ జాతీయ కార్యవర్గం ఉత్తర్వులను అనుసరించి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టాలని బీజేపీ మర్కుక్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ తెలిపారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ కోసం పోలింగ్ బూతు కార్యకర్తలకు శక్తి కేంద్రం ఇంచార్జీలకు, మండల పదాధికారులు వివిధ మోర్చాల పదాధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రాథమిక సభ్యత్వం నమోదు చేయు విధానం గురించి వివరించారు. అందుకు కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 గురించి ఆన్లైన్ ద్వారా నమో యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభ్యత్వ చేస్తారన్నారు. జిల్లా, మండల స్థాయిలో సెప్టెంబర్ మూడవ తేదీన సభ్యత్వాన్ని ప్రారంభిస్తారన్నారు.

కుల బహిష్కరణ పట్ల ఆందోళన

నవ తెలంగాణ- రాయపోల్



సిద్దిపేట జిల్లా భూంపల్లి అక్బర్ పేట మండలం బొప్పాపూర్ గ్రామ నివాసి బండమీది సాయిలు మృతి పట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు సంతాపం వ్యక్తం చేశారు . ఇదే క్రమంలో బండమీది సాయిలు కుటుంబాన్ని కులంలో నుండి బహిష్కరించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. నేటి ఆధునిక సాంకేతిక యుగంలో కుల వివక్షత కుల బహిష్కరణకు ఆస్కారం లేదని ఆస శ్రీరాములు ఆందోళన వ్యక్తం చేశారు.కుల బహిష్కరణ పట్ల బొప్పాపురం గ్రామస్తులు పునరాలోచించుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు కోరారు.

మున్సిపాలిటీలో పట్టుకు పార్టీల ప్రయత్నం

- పోటీపడుతున్న ప్రధాన పార్టీలు

నవతెలంగాణ-గజ్వేల్

మున్సిపల్ ఎన్నికలు వస్తే కుర్చీపై కర్చీఫ్ వేయాలని అన్ని ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. ప్రస్తుతం మున్సిపల్ పాలకవర్గం వచ్చే సంవత్సరం జనవరి 26తో పదవీ కాలం ముగుస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పిటిసి, సహకార సంఘం ఎన్నికలు వరకు మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తాయి. ఇప్పటి నుంచే సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ, సీపీ ఐ (ఎం), సీపీఐ, బీజేపీ, బీఎస్పిలు రంగంలో ఉండే అవకాశం కనిపిస్తుంది. ఎన్నికలు వచ్చేనాటికి మరిన్ని పార్టీలు కొత్తవి పాతవి రంగంలో ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం గజ్వేల్ ప్రజ్ఞాపూర్, చేర్యాల, దుబ్బాక, హుస్నాబాద్, సిద్దిపేట మున్సిపాలిటీలు ఉండగా ఇందులో సిద్దిపేట మినహా నాలుగు మున్సిపాలిటీల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వహించారు. ప్రధాన పార్టీలు చైర్మన్ స్థానాన్ని దక్కించుకోవాలని మిగతా కౌన్సిల్ సభ్యులు కూడా మెజార్టీ సాధించాలనే ఉద్దేశంతో పార్టీ నేతలు ఆయా వార్డులకు పోటీ చేసే నాయకులను సిద్ధం చేసుకుంటున్నారు.

ఆయా మున్సిపల్‌లో కౌన్సిల్ సభ్యులు..

సిద్దిపేట జిల్లాలో 115 మంది కౌన్సిల్ సభ్యులు ఉన్నారు. ఒక్కొక్క వార్డులో 1400 నుంచి 2000 వరకు ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం ఉన్న కౌన్సిల్ సభ్యుల పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలకు తెలుసు. వచ్చే ఎన్నికల్లో వారు పోటీ చేస్తే ఏ స్థానంలో ఉంటారో అప్పటి ఓటింగ్ బట్టి తెలుస్తుంది. ప్రస్తుతం సిద్దిపేట మున్సిపల్ పరిధిలో 36 కౌన్సిల్ స్థానాలు ఉండగా ఐదు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యులు ఉండగా ఎంఐఎం, స్వతంత్ర అభ్యర్థులు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మొత్తం 20 వార్డులు ఉండగా 20 మంది లో ఒకరు కాంగ్రెస్ నుంచి గెలిచి బీఆర్ఎస్ పార్టీకి వెళ్లగా మళ్లీ ఇటీవల తిరిగి కాంగ్రెస్‌కు వచ్చారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి 13 మంది గెలుపొందగా, ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందగా కాంగ్రెస్ అభ్యర్థి ఒకరు గెలుపొందారు. రాజకీయ సమీకరణలు మారి ఆరుగురు స్వతంత్రులు బీ ఆర్ ఎస్ పార్టీలో చేరిపోయారు. హుస్నాబాద్ లో 20 మంది కౌన్సిల్ సభ్యులు ఉండగా దుబ్బాకలో 20 మంది కౌన్సిల్ సభ్యులు ఉన్నారు. చేర్యాలలో 12 మంది కౌన్సిల్ సభ్యులు ఉన్నారు. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల మూలంగా కొంత వరకు తారుమారు అయింది.

చైర్మన్ కుర్చీపై అన్ని పార్టీల కన్ను

సిద్దిపేట జిల్లాలో ఉన్న ఐదు మున్సిపాలిటీలో సిద్దిపేట మినహా గజ్వేల్ ప్రజ్ఞాపూర్, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల మున్సిపల్ చైర్మన్ కుర్చీలపై చాలామంది నాయకులు కన్ను వేసి వేశారు. కొందరు గత ప్రభుత్వంలో చైర్మన్‌గా పనిచేసి మళ్లీ కాంగ్రెస్‌లో చేరి చైర్మన్ స్థానాన్ని దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కొక్క పార్టీ నుంచి ప్రస్తుతం రాజకీయ నాయకుల పరిశీలన పట్టి



ఆర్థికంగా సామాజికంగా బలమైన నాయకులుగా ఉన్న వారు చాలామంది ఉన్నారు. పార్టీ అధిష్టానం మున్సిపల్ ఎన్నికల నాటికి గ్రీన్ సిగ్నల్ ఎటువైపు వెళుతుందనేది తెలియడం లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో గజ్వేల్ మున్సిపల్ స్థానంపై మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ భరోసా తీసుకొని కాంగ్రెస్ పార్టీలో తన కేడర్‌తో చేరిపోయారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నుంచి చాలామంది యువత పోటీ పడుతున్నారు. పార్టీ అధిష్టానం ఎటువైపు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో ఇప్పుడే చెప్పలేం. మున్సిపల్ ఎన్నికల నాటికి మరిన్ని రాజకీయ సమీకరణలు మారే అవకాశం లేకపోలేదు.

కబ్జాకు గురైన చెరువులు

కుంటలను తిరిగి స్వాధీనం చేసుకోవాలి

నవ తెలంగాణ-సిద్దిపేట



10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో సిద్దిపేటలోని చెరువులు, కుంటల భూములు బీఆర్ఎస్ నాయకుల కబంధాల హస్తాల్లోకి వెళ్లాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేసిన స్థలాలను సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు. హైదరాబాదులో చెరువులు కబ్జా చేసిన వారిపై హైడ్రా ఏ విధంగా చర్యలు తీసుకుంటుందో, అలాగే సిద్దిపేటలో కూడా సిడ్రా రావాలని అన్నారు. సిద్దిపేట పట్టణంలో ఎన్నో చెరువులు కబ్జాకు గురైనట్లు తెలిపారు. భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకునేలా ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, గయాజుద్దీన్, రాశాథ్, సందీప్ యాదవ్, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు పోలీస్ పర్మిషన్ తీసుకోవాలి

- డీజేలకు అనుమతి లేదు
- గజ్వేల్ సీఐ బి.సైదా



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ పట్టణం, అన్ని గ్రామాల్లో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పని సరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని సీఐ బి.సైదా స్పష్టం చేశారు. శనివారం ఆయన గణేష్ మండపాల నిర్వహణపై మాట్లాడారు. అనుమతి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గం.నుంచి ఉదయం6 వరకు వాటిని వినియోగించవద్దని తెలిపారు. పూర్తి వివరాల కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ/ ఎస్ఐ వద్ద నుంచి సమాచారం తెలుసుకోవాలన్నారు. కరెంట్ కనెక్షన్ కోసం డీడీ లు తీయాలని, విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరన్నారు.మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దని, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలన్నారు. డీజేలకు అనుమతి లేదని, రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలన్నారు.మండపాల వద్ద సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలని, ఫైర్ సేఫ్టీ తప్పక పాటించాలన్నారు.పాయింట్ బుక్ కూడా ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ముఖ్యంగా శాంతియుత వాతావరణంలో పండుగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

నవతెలంగాణ-ములుగు



రోటరీ క్లబ్ ద్వారా రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు సామల నరసింహారెడ్డి శనివారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం అన్న సాగర్ గ్రామంలో ఐదుగురు మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా రోటరీ క్లబ్ కృషి చేస్తుందని, కుటుంబంలో మహిళలే క్రమశిక్షణ పాటిస్తారని. ప్రతి మహిళా ఆర్థికంగా ఉన్నతి సాధించాలనే లక్ష్యంతో రోటరీ క్లబ్ పని చేస్తుందన్నారు. మరిన్ని కార్యక్రమాలతో రోటరీ సేవా కార్య క్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి సాయిరెడ్డి, క్లబ్ చైర్మన్లు కరుణాకర్ రెడ్డి, దాస జగదీశ్వర్, పూర్వ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,క్లబ్ సభ్యుడు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేటలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ మండల కమిటీని నియమించినట్లు జిల్లా కో కన్వీనర్ జంజీరపు ఎల్లేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ మండల కన్వీనర్‌గా అమ్ముల వెంకటయ్య, పేయల నాగరాజు, ఏడ మధు, కో కన్వీనర్‌గా టి అరవిం దులను నియమించారు. పివి రావు ఆశయాలను ముందు కు తీసుకువెళ్లి, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ బొమ్మల విజయ్ పాల్గొన్నారు.

విద్యాలయాల్లో సమస్యలకు తక్షణ పరిష్కారం

- కేజీబీవీ, ఆదర్శను సందర్శించిన త్రీ మ్యాన్ కమిటీ బృందం
- విద్యాలయాల్లో వసతుల పరిశీలన
- భోజనం, పారిశుద్ధ్యం, ఆరోగ్యం వివరాలపై ఆరా

నవతెలంగాణ-బెజ్జంకి

విద్యాలయాల్లో భోజనం, పారిశుద్ధ్యం, అనారోగ్య సమస్యలకు అయా సంబంధిత అధికారులు చొరవ చూపి తక్షణం పరిష్కారిస్తారని విద్యార్థులు తమ సమస్యలను తహసిల్దార్, ఎంపీడీఓ,వైద్యారోగ్య శాఖల దృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీ, ఆదర్శ విద్యాలయాలను కలెక్టర్ ఆదేశానుసారం త్రీ మ్యాన్ కమిటీ బృందం (తహసిల్దార్, ఎంపీడీఓ, వైద్యాధికారి) సందర్శించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విద్యార్థుల వసతి, భోజనం, పారిశుధ్యంపై త్రీ మ్యాన్ కమిటీ బృందం క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.విద్యాభోజన, వసతి,భోజనం,పారిశుధ్య నిర్వహణపై విద్యార్థులను, బోధన సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.తరగతి గదుల్లో విద్యా బోధన,భోజనం అందించే విధానంపై కమిటీ బృందం వివరాలు సేకరించి భోజనం తయారు,కూరగాయలను పరిశీలించారు.బోధన సిబ్బంది తీరు,విద్యా బోధన తీరుపై విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం అయా విద్యాలయాల్లో బోధన సిబ్బంది, విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ సులోచన,ఆశా కార్యకర్తలు టీ.రజిత, రేణుకా, కేజీబీవీ ప్రత్యేకాధికారి శ్వేత పాల్గొన్నారు.

కేజీబీవీలో సమస్యల గుర్తింపు

కేజీబీవీలో విద్యార్థినిలకు తరగతి గదుల్లోనే వసతి ఏర్పాటుచేయడంతో గదుల కొరతను గుర్తించినట్లు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కేజీబీవీ విద్యాలయం వెనుకభాగంలో వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెందే అవకాశాలున్నాయని గ్రామంలోని వృథా మట్టితో పూడ్చి నీరు నిల్వ లేకుండా చర్యలు చేపడుతామని ఎంపీడీఓ ప్రవీన్ తెలిపారు.విద్యార్థులకు వైద్య



సేవలు అందుబాటులో ఉన్న ఆస్పత్రిలోనే అందిస్తున్నామని ఇంచార్జీ వైద్యురాలు భాగ్యలక్ష్మి తెలిపారు.

జ్వరాల భారిన 20 మంది ఆదర్శ విద్యార్థులు..

ఆదర్శ విద్యాలయాన్ని త్రీ మ్యాన్ కమిటీ బృందం సందర్శించి వసతి గృహాన్ని, విద్యాలయాన్ని పరిశీలించారు.సుమారు 20 మంది విద్యార్థులు జ్వరాల బారిన పడి స్వగృహాలకు వెళ్లినట్లు గుర్తించామని సోమవారం విద్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంచార్జీ వైద్యురాలు భాగ్యలక్ష్మి తెలిపారు. అనంతరం పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానాచార్యులు హర్మీత్ కౌర్, బాలయ్య, పీడీ కనుకారెడ్డి,బోధన సిబ్బంది, ఆరోగ్య కేంద్రం సీహెచ్ఓ సిద్ధప్ప, ఆశా కార్యకర్త రేణుకా పాల్గొన్నారు.

ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్

నవ తెలంగాణ - సిద్దిపేట



ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ ప్రేరణతో కలిసి ఇందిరానగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వర్షాకాలం దృష్ట్యా వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ఇంటి ఆవరణలో నిల్వ నీరు ఉండకూడదని, నిల్వ నీరు ఉండడం వలన దోమ వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపిస్తాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వీటి వలన వస్తాయని, ఏ రకమైన దోమ వలన వస్తాయి, ఆ దోమలు ఎలాంటి నీటిలో ఆవాసం ఉంటాయని విద్యార్థులను అడిగి, వారికి వివరించారు. మీరు కూడా ఇంటికి వెళ్లిన అనంతరం మీ ఇంట్లో వాళ్లకి, చుట్టుపక్క వాళ్లకు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలన్నారు. భోజనం చేసే సమయంలో తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. రోబోటిక్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ లను పరిశీలించారు. అనంతరం నాసార్ పుర లోని అర్బన్ హెల్త్ సెంటర్‌ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ వనిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలి

నవ తెలంగాణ-సిద్దిపేట



విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలని టీజీ ఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. టీజీ యు ఇ ఈ యు సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ భవన్ సర్కిల్ ఆఫీస్ లో శనివారం ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను పర్మినెంట్ చేస్తామని మోసం చేసి, ఆర్టిజన్లుగా గుర్తించారని, పూర్తిస్థాయిలో పర్మినెంట్ చేయడం మర్చి కార్మికులకు అన్యాయం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం ఇప్పటికైనా ఆర్టిజన్ ఉద్యోగులందరికీ కన్వర్షన్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గా కోరుతున్నామని అన్నారు. ఆర్టిజన్ లందరూ కూడా శాశ్వత పనిలో రెగ్యులర్ ఎంప్లాయ్ చేసే పని చేస్తున్నారని, కాబట్టి వీరిని కూడా రెగ్యులర్ పోస్టులలో కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధు, జిల్లా అధ్యక్షుడు అశోక్, డివిజన్ అధ్యక్షుడు కర్ణాకర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకరాజు, జిల్లా నాయకులు సుధాకర్, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ - సిద్దిపేట



స్థానిక సిద్దిపేటలోని శ్రీ చైతన్య విద్యాసంస్థలలో ఈ విద్యా సంవత్సరం వారు అనుకున్న అడ్మిషన్లు రాలేదని, తక్కువ జీతానికి పనిచేస్తామంటూ వచ్చిన ఇంటర్, డిగ్రీ అర్హత ఉన్నటువంటి వాళ్లను ఉపాధ్యాయులుగా నియమించుకొని, గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను అర్థాంతరంగా తొలగించడం ఎంతవరకు న్యాయమని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఫోరమ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నాలుగు సంవత్సరాలుగా ఆయా శ్రీ చైతన్య పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను అర్థాంతరంగా, ఎలాంటి కారణాలు కూడా తెలపకుండా విధుల నుంచి తొలగించి, ఇంటికి వెళ్లిపొమ్మని తిప్పి పంపించారని, ఇదేమని ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం తరపున వెళ్లి అడగగా అడగడానికి మీరెవరని చాలా దురుసుగా సమాధానం చెబుతున్నారన్నారు. తిరిగి వారిని వేరువేరు పాఠశాలల్లో నియమించుకుంటామని చెప్పారని, వారు చెప్పిన విధంగా మరొక పాఠశాలకు వెళ్లి అడగగా ఇక్కడ ఖాళీలు లేవని, మళ్లీ తిరిగి తొలగించిన పాఠశాల కి వెళ్ళండని ఇతర బ్రాంచ్‌ల ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కార్యదర్శి నవీద్, ఉపాధ్యక్షులు సిద్దు ప్రజాపతి, కనకరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా బాట లక్ష్మీ నరసింహా స్వామి కల్యాణం

- హాజరైన మర్కుక్ మాజీ జెడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని గణేష్ పల్లి గ్రామ శివారులో గల బాట లక్ష్మీ నరసింహస్వామి శ్రావణ మహోత్సవంలో భాగంగా శనివారం ఉళగం, సుప్రభాతసేవ, తిరువారాధన, బాలభోగము, ఆవాహిత దేవతార్చన హవనములు, శ్రీలక్ష్మీనారసింహస్వామి వారి దివ్య సహస్రనామస్తో, మూలమంత్రపావనము, మహా పూర్ణాహుతి ఉ .11 గం.లకు శ్రీబాట లక్ష్మీనారసింహస్వామి వారి శాంతి కళ్యాణము అంగ రంగ వైభవంగా, కనుల విందుగా జరిగింది.అనంతరం తీర్థ ప్రసాద వితరణ, మహాదాశీర్వచనము. అన్నసమారాధన. రథోత్సవము (ఊరేగింపు గుడి చుట్టూ) ధ్వజ అవరోహణము, ఏకాంత సేవ, తీర్థ ప్రసాద వితరణ, భజన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కల్యాణ మహోత్సవంలో మర్కుక్ మాజీ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ పల్లి మాజీ సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు ఆలయ అర్చకులు ఉపేందర్, మధుపంతులు, సతీష్,సంతోష్, దయానంద్, మాజీ ఉప సర్పంచ్ మహేశ్,మాజీ , నాయకులు నర్సింలు, పుట్ట రామరాజు,హరికృష్ణ, శ్రీనివాస్, పుట్ట జయరాములు, పుట్ట భీమరాజు, బొగ్గుల బాల రాజు, రామచంద్రం, నాగార్జున, చీకోటి నరేందర్, శ్రీనివాస్, స్వర్గం శ్రీనివాస్, తదితరులున్నారు.

జెడ్పీటీసీ ఆధ్వర్యంలో అన్నదానం

మండల పరిధిలోని గణేష్ పల్లి గ్రామంలో గల బాట లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

14న నిజాంబాద్‌లో బాలికల రోడ్డు సైక్లింగ్ పోటీలు

నవతెలంగాణ-సిద్దిపేట



నిజామాబాద్ జిల్లాలో ఈ నెల 14,15వ తేదిలలో ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ రోడ్ సైక్లింగ్ ఈవెంట్ ఖేలో ఇండియా, సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించినట్లు జిల్లా ఇంచార్జ్ క్రీడల శాఖ అధికారి జయదేవ్ ఆర్య, సిద్దిపేట ఖేలో ఇండియా సెంటర్ కోచ్ సంజీవ్‌లు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ రోడ్ , ట్రాక్ సైక్లింగ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ పోటీలు జరుగుతాయని, సౌత్ జోన్ కోసం ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ రోడ్ సైక్లింగ్ ఈవెంట్‌ను నిజాంబాద్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో ఉన్న క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 96407 60193 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దు

నవతెలంగాణ- గజ్వేల్



రైతు రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ అన్నారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని క్యాసారం గ్రామంలో రైతులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ ప్రతి రైతుకు అయ్యేలా చూస్తున్నామని ఆయన చెప్పారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు స్టేట్మెంట్, పట్టా పాస్ పుస్తకాలు వాటిని పరిశీలించి రైతుకు రుణమాఫీ విషయాన్ని వివరిస్తున్నామని ఆయన చెప్పారు. రైతు రుణమాఫీకి అర్హులైన అందరికీ జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు నాగరాజు, ఏఈఓ లు గణేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలకి కూలిన ఇల్లు

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి గ్రామానికి చెందిన నాచగోని శ్రీనివాస్, ఇల్లు పూర్తిగా కూలిపోయింది. దీంతో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని బాధితుడు తెలిపారు. వర్షానికి ఇల్లు కూలిపోవడంతో తనకు ఉండేందుకు గూడు లేకుండా పోయిందని ప్రభుత్వం వెంటనే తనకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

గద్దర్ అవార్డు అందుకున్న కళాకారుడు శ్రీనివాస్

నవతెలంగాణ-జగదేవపూర్



గిద్దే గళం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో శుక్రవారం గద్దర్ అవార్డ్స్ మహోత్సవం కళాకారుల ధూంధాం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుడు శ్రీనివాస్ మాట్లాడుతూ గద్దర్ అవార్డు రావడం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కళాకారుడు శ్రీనివాస్ ధూంధాం కార్యక్రమం పాల్గొని తన ఆటపాటలను గద్దర్‌తో పనిచేసిన గుర్తులను యాది చేసుకుంటూ పాటలు పాడారు. దీంతో గద్దర్ అవార్డును కళాకారుడు శ్రీనివాస్ సొంతం చేసుకున్నారు. ప్రొఫెసర్ కాశీం, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, గిద్దే గళం రాంనర్సయ్య చేతుల మీదుగా గద్దర్ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ 33 జిల్లాలకు సంబంధించిన కళాకారులు, మేధావులు పాల్గొన్నారు.

మండలంలోని అక్రమాలపై చర్యలు చేపట్టాలి

- అధికారులకు ఫోన్‌లో మంత్రి అదేశాలు

నవతెలంగాణ-బెజ్జంకి



మండలంలో ప్రభుత్వ భూముల అక్రమణ, అక్రమ పట్టాలు, అక్రమ నిర్మాణాలపై తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేసినట్టు స్వేరోస్ నెట్ వర్క్ జిల్లాధ్యక్షుడు ఉప్పులేటి బాబు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో బీసీ రాష్ట్ర సంక్షేమ సంఘం కార్యదర్శి రంగు సంపత్ గౌడ్‌తో కలిసి మండల యువకులు ఉప్పులేటి బాబు, ఉప్పులేటి శ్రీనివాస్,బండి శేఖర్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో అక్రమాలపై వినతిపత్రమందజేశారు. కేంద్ర మంత్రి తక్షణమే సానుకూలంగా స్పందించి సంబంధిత జిల్లాధికారులకు ఫోన్ చేసి చర్యలు చేపట్టాలని అదేశాలిచ్చినట్టు ఉప్పులేటి బాబు తెలిపారు.

ప్రభుత్వ బాలికల కళాశాలను తనిఖీ చేసిన డిఐఈఓ



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల డి ఐ ఈ ఓ రవీందర్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు జరుగుతున్న యూనిట్ టెస్ట్ పరీక్షల తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సిలబస్, కళాశాల సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం లెక్చరర్స్ తో సమావేశమై విద్యార్థుల సంఖ్య పెరుగుదలకు, మంచి రిజల్ట్స్ రావడానికి చేపట్టవలసిన చర్యలను వారికి సూచించారు. అనంతరం కళాశాల లెక్చరర్స్ ఆయనను సన్మానించారు.

శాంతియుతంగా వినాయక చవితి నిర్వహించాలి

- అన్ని జాగ్రత్తలు ఆర్గనైజేషన్ సభ్యులు పాటించాలి





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు అన్ని జాగ్రత్తలు పాటించి, శాంతియుతంగా వినాయక చవితి జరుపుకోవాలని గజ్వేల్ సిఐ బి. సైదా అన్నారు. శనివారం గజ్వేల్ పిఎస్ఆర్ గార్డెన్ లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బి. సైదా మాట్లాడు తూ శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ చవితి పండగ, నిమజ్జనోత్సవాలను చేసుకోవాలన్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులకు పాటించవలసిన జాగ్రత్తలు నిబంధనలను గురించి తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నవతెలంగాణ-కొండపాక: కుకునూరు పల్లి మండల పరిధిలోని చిన్న కిస్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తలకొక్కుల చంద్రకళ - లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడి మెటిరియల్‌ను అందజేశారు. 6వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మూడు భాషలలో భాషా ప్రావీణ్యం పెంచుకొనుటకు మరియు వ్యక్తిత్వ వికాసమునకు ఉపయోగపడే లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్, కోశాధికారి టీ.దుర్గా ప్రసాద్,కార్యదర్శి టీ.మధు సూధన్ సభ్యులు డాక్టర్ టి. కృష్ణ కాంత్ ,ప్రధానోపాధ్యాయుడు చేన్న శ్రీనివాస్ గారు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సిల్ అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థులకు శనివారం వెలమూరి ఫౌండేషన్, హెల్పింగ్ సొసైటీ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా విద్యార్థినిలకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్ అందజేశారు. ఈ సందర్భంగా వేలమూరి ఫౌండేషన్, శ్రీ శ్రీనివాస పేపర్ ఏజెన్సీ ఫౌండర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం దాతలు అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెలమూరి ఫౌండేషన్ సభ్యులు శాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, తదితరులున్నారు.

కన్నుమూస్తే కాటికి దారేది.?

- సచ్చితే సమాధికి స్థలం ఏది?
- ఎట్లా బతకాలి, ఎలా బతకాలి
- మల్లన్నసాగర్ భూనిర్వాసితుల దుర్భర పరిస్థితి



నవతెలంగాణ-గజ్వేల్

కన్ను మూస్తే కాటి ఎక్కడో తెలియని పరిస్థితి మల్లన్నసాగర్ నిర్వాసితులది. బతికినంత కాలం బతికాం సచ్చినంక సమాధి ఎక్కడ కట్టుకోవాలి, చితిని ఎక్కడ పేర్చుకోవాలో తెలియక దారి వెంబడి పోయే దానయ్య బతుకులుగా మల్లన్న సాగర్ నిర్వాసితుల జీవన పరిస్థితి నెలకొన్నది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు మల్లన్న సాగర్ చుట్టూ ఓట్ల రాజకీయం చేశాయి. ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన నేతలు ఇప్పుడు మల్లన్న సాగర్ నిర్వాసితులకు కన్నుమూస్తే కాటికి దారి చూపలేదు. సస్తే సమాధి కట్టుకొనే స్థలము లేదు.

మల్లన్నసాగర్ రిజర్వాయర్ భూనిర్వాసితుల గోసను పట్టించుకునే వారు కరువయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకువెళ్లే వారు లేకపోవడంతో సమస్య రోజురోజుకూ జఠిలమవుతోంది. ఉపాధి మార్గం లేక నిర్వాసితులు కూలీ పనులకు వెళ్లాల్సి వస్తున్నది. యువత చెడు అలవాట్లకు బానిసలవుతున్నారు. ప్యాకేజీ, పరిహారం, ప్లాట్లు రాని వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగివేసారిపోతున్నారు. వీరి సమస్యలపై బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించే నాథుడే లేకపోవడంతో భూనిర్వాసితుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

పరిహారం కోసం ఎదురు చూపులు

మల్లన్నసాగర్ రిజర్వాయర్లో భూములు, ఇళ్లను కోల్పోయిన అనేక మందికి ఇంకా ప్యాకేజీ, పరిహారం అందక ఎదురుచూపులు తప్పడం లేదు. మూడేళ్ల క్రితం గజ్వేల్‌కు కట్టుబట్టలతో వచ్చిన భూనిర్వాసితులకు రావాల్సిన అనేక పరిహారాలు, ప్లాట్లు ఇప్పటికీ దక్కకపోవడంతో కాగితాలు పట్టుకుని తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఒంటరి మహిళలు, 18 ఏళ్ల పైబడిన యువతీ, యువకులకు సంబంధించిన పరిహారాలు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటన్నింటిపై అధికారులు పలుమార్లు సమీక్షలు చేస్తున్నా ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతో వారు సైతం ఏమీ చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి లేదా ఇతర మంత్రులు ఈ విషయమై ఇప్పటి వరకు సమీక్ష చేయకపోవడం గమనార్హం.

మల్లన్న సాగర్ విస్తీర్ణం.

మల్లన్న సాగర్ జలాశయంలో 8 గ్రామపంచాయతీలు, ఆరు మదిరే గ్రామాలు, 17వేల ఎకరాల భూసేకరణ, ప్రాజెక్టు 24 కిలోమీటర్ల చుట్టూ గుండ్రంగా నిర్మించారు. 60 మీటర్ల ఎత్తులో ఉంది. మల్లన్న సాగర్ పరిధిలో వేముల గట్టు, ఏటిగడ్డ కృష్ణాపూర్, పల్లె పహాడ్, లక్ష్మాపూర్, బంజేరుపల్లి, ఎర్రవల్లి, సింగారం గ్రామపంచాయతీలుగా ఉన్నాయి. మరో 6 మదిరే గ్రామాలు అనుసంధానంగా ఉన్నాయి. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారానికొచ్చిన రేవంత్ రెడ్డి, బీజేపీ అగ్ర నేతలు మల్లన్న సాగర్ నిర్వాసితులకు అన్ని వసతులు కల్పిస్తామని హామీలు గుప్పించి ఓట్లు వేయించుకున్నారు. కనీసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మల్లన్న సాగర్ నిర్వాసితుల పరిస్థితులను బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్న సాగర్ కాలనీ నెలగొన్న సమస్యలు పరిష్కారానికి సమావేశంలో చర్చ జరగకపోవడంతో నిర్వాసితులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిరాశే మల్లన్నసాగర్ భూనిర్వాసితుల అంశం, నిధుల కేటా యింపు విషయమై అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కొలిక్కి వస్తుందని భావించగా నిర్వాసితులకు నిరాశే ఎదురైంది.

మరో 300 కోట్లు అయితే...

భూనిర్వాసితుల సమస్యలు తెలిసిన జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, ఇతర మంత్రులు ఈ అంశంపై ఆటు అసెంబ్లీలో ఇటు కేబీనెట్ సమావేశంలో ప్రస్తావించకపోవడం, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదు. రూ.300 కోట్లు కేటాయిస్తే పరిహారం, ఇతరత్రా మౌలిక సదుపాయాలు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ ప్రభుత్వం ఆ దిశగా చొరవ చూపడం లేదని అధికారులు తెలిపారు. భూనిర్వాసితులు కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే తమకు ఇబ్బందిగానే ఉందని పేర్కొన్నారు.



ఎలా బతకాలి. నిర్వాసితురాలు

రూప, బ్రాహ్మణ బంజేరుపల్లి

ఊరిని వదిలి వచ్చాం. ఇక్కడ బతుకుదెరువు లేదు. ప్రభుత్వం ప్యాకేజీ ఇవ్వలేదు. సరైన మౌలిక సదుపాయాలు లేవు. ఓట్ల ముందు నాయకులు వచ్చి పోయారు. అన్ని సమస్యలు తీరుస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారు. మళ్లీ కనిపిస్తలేరు.



అసలే ప్యాకేజీ రాలేదు

నిర్వాసితురాలు సుజాత, వేముల గట్టు

కలెక్టర్ రాత్రికి రాత్రే ఊరు ఖాళీ చేయించారు. ప్యాకేజీ ఇయ్యలేదు. ప్లాట్లు రాలేదు. అధికారుల చుట్టూ తిరుగుతున్నాం. అయినా పట్టించుకోలేదు. మొన్న ఎన్నికల్లో ఓట్లు వేశాం. అన్ని చేస్తామని చెప్పి వెళ్లారు. ఇప్పటికి ముఖాలు కనిపిస్తలేవు.



ఇక్కడ ఎలాంటి వసతులు లేవు

నిర్వాసితులు వెంకటాచారి, బ్రాహ్మణ బంజరపల్లి

ఇక్కడ కాలం చేసే వారికి కాటి పెడదామంటే స్థలం లేదు. 8 గ్రామపంచాయతీలో అదే పరిస్థితి ఉంది. ప్రభుత్వం రాత్రికి రాత్రి తమను తీసుకొచ్చి గజ్వేల్‌లో దించేసింది. ప్రాజెక్టు పూర్తి చేశారు. మల్లన్న సాగర్ పరిధిలో ఉన్న నిర్వాసితుల గోస పట్టించుకోవడం లేదు. సచ్చిన వాళ్లకు సమాధి ఎక్కడ పెట్టాలో తెలియడం లేదు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన నాయకులు ఓట్ల కోసం ముచ్చట్లు చెప్పి వెళ్లిపోయారు.

హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- తహశీల్దార్ జి.సరిత

నవతెలంగాణ-నంగునూరు







హాస్టల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహశీల్దార్ జి.సరిత హాస్టల్ సిబ్బందికి సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ లక్ష్మప్ప, వైద్యాధికారి డాక్టర్ సరితతో కలిసి మండలంలోని పాలమాకుల షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ బాలుర హాస్టల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలపై తరచు హాస్టల్‌లను సందర్శించాలని స్థానిక సిబ్బందికి సూచించారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. వర్షాకాలం కావడంతో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్ లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, అలాంటి వ్యాధులు దరి చేరకుండా ఉండేందుకు వైద్య సిబ్బంది సూచనలు, సలహాలు తప్పకుండా పాటించాలని, విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాలలోని మధ్యాహ్నం భోజన పనితీరును వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ అనురాధ, హాస్టల్ వార్డెన్ బి.గణేష్, హెల్త్ అసిస్టెంట్ మహేందర్, పంచాయతీ కార్యదర్శి అనిత ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రుణమాఫీ పొంది.. సర్కార్‌పై విమర్శలా

- చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ సర్కారు అందిస్తున్న రుణమాఫీ పొంది కూడా.. ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ధర్నాలు చేయడం హాస్యాస్పదం" అని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ సర్కారు పట్ల ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు నిరసనలు,ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇదివరకే రుణమాఫీ పొంది మరలా కొత్త రుణాన్ని పొందుతున్న రైతులకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దుబ్బాక పీఏసీఎస్ పరిధిలో 595 మంది రైతులు రుణమాఫీకి అర్హత కలిగి ఉండగా 454 మందికి మూడు విడతల్లో రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందన్నారు.పలు సాంకేతిక కారణాలచే తిరస్కరణకు గురైన రైతులు మండల వ్యవసాయ అధికారిని, కాంగ్రెస్ నాయకులను సంప్రదించాలని సూచించారు. ప్రతి రైతుకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట దుబ్బాక పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్,పీఏసీఎస్ డైరెక్టర్లు,కాంగ్రెస్ జిల్లా నాయకులు అనంతుల శ్రీనివాస్,దుబ్బాక మున్సిపల్,మండల అధ్యక్షులు సర్మేట ఏసురెడ్డి, కొంగర రవి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల భరత్,జిల్లా స్పోక్స్ పర్సన్ మచ్చ శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్,మాజీ సర్పంచ్ లు గడిల జనార్ధన్ రెడ్డి,గుండ శంకర్,సద్ది రాజిరెడ్డి, మట్ట కిషన్ రెడ్డి,పలువురు నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

రైతు నిర్ధారణ సర్వేను రైతులు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-రాయపోల్



రేషన్ కార్డు లేనివిధంగా రుణమాఫీ జరగని రైతులను నిర్ధారించడం కోసం సర్వే నిర్వహించడం జరుగుతుందని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల నిర్ధారణ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. దానిలో భాగంగానే వివిధ కారణాలతో రుణమాఫీ జరగని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని రేషన్ కార్డు లేకుండా రైతు రుణమాఫీ కానీ 109 రైతులు రాయపోల్ మండల వ్యాప్తంగా ఉన్నారని వారందరి ఆధారాలు, ధృవపత్రాలు తీసుకొని పై అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో నరేష్, ఏఈఓలు కవిత, ప్రవీణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక హక్కుల కోసం పోరాటం చేస్తాం

- రాష్ట్ర అధ్యక్షులు ముప్పారం ప్రకాష్

నవతెలంగాణ-గజ్వేల్



సామాజిక హక్కుల పోరాటం సాగిస్తామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పారం ప్రకాష్ అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో టీవిఆర్ ఫౌండేషన్ తలకొక్కుల రాజు ఆధ్వర్యంలో సామాజిక హక్కుల సాధన, గత 10 ఏండ్ల తెలంగాణ ప్రజల స్థితిగతుల అంశంపై జిల్లా సదస్సును నిర్వహించారు. గత 15లలో పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎలాంటి లాభం చేకూరలేదని సామాన్యమైన పేదల భూములు లాక్కొని వైకుంఠధామాలు క్రీడా ప్రాంగణాలు పేరిట భూములు లాక్కున్నారన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చడం సమంజసం అయినప్పటికీ అనుమతులు ఇచ్చిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. సామాజిక హక్కుల పోరాటం కోసమే విద్యార్థులను ఏకం చేసి భవిష్యత్తులో పోరాటాన్ని మరింత ఉద్భతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్ ఫౌండేషన్ అధినేత తలకొక్కుల రాజు, సామాజిక సంఘం రాష్ట్ర నాయకులు కానుగుల రమణకర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ చిలసాగరం ప్రవీణ్, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల రైడ్

నవతెలంగాణ-నంగునూరు



మండలంలోని రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో శుక్రవారం రాత్రి కొంతమంది వ్యక్తులు కలి జూదమాడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, రాజగోపాలపేట పోలీసులు దాడులు నిర్వహించారు. నలుగురు వ్యక్తులు కలసి జూదం ఆడుతుండగా, అందులో నుంచి ఒక వ్యక్తి పారిపోగా ముగ్గురిని అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుంచి రూ.4,200ల నగుదు, రెండు మొబైల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు రాజగోపాల్ ఎస్సై ఎం.డి.ఆసీఫ్ తెలిపారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన మానుపటి అశోక్, కొలిపాక బాబు, గుండెల్లి రాజులను అదుపులోకి తీసుకోగా మానుపటి కిషన్ పారిపోయాడన్నారు. వారి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ప్రభుత్వం బీసీకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- జిల్లాసోషల్ మీడియా ఇంఛార్జి శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి బలమైన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డిలో ఇచ్చిన హామీ ప్రకారం మాకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్నారు. బీసీ కులగణన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని, గందరగోళంలో ఎన్నికలు నిర్వహించవద్దన్నారు. లేదంటే రాస్తారోకోలు, దీక్షలు, అమరణ దీక్షలు ప్రతి గ్రామంలో నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట మండల బీసీ సంఘము అధ్యక్షులు వల్లపు నర్సింలు, వెంకటాచారి, పద్మశాలి రాజు, యాదగిరి, తదితరులు ఉన్నారు.

చట్టాలు నేరాలపై విద్యార్థులకు అవగాహన

- అపరిచితులపట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



సమాజం పట్ల ఉండే చట్టాల గురించి ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని గజ్వేల్ సీఐ బి. సైదా, ట్రాఫిక్ సిఐ మురళీలు అన్నారు. శనివారం గజ్వేల్ ప్రగతి ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు డ్రగ్, తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించి, గజ్వేల్ షీటీం బృందం పని తీరు తెలియజేసారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించుకొని చదువుకోవాలని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలన్నారు. విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 కాల్ చేయాలన్నారు. సిద్దిపేట షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మెట్టయ్య చౌదరి, కరస్పాండెంట్ అంబదాస్, అధ్యాపకులు, భరోసా సెంటర్ సిబ్బంది హరిత, అనూష, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది శ్రీరాములు, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

కంటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి, ఆర్‌బీఎస్ కెటీం ఆధ్వర్యంలో శనివారం మునిగడప, గొల్లపల్లి గ్రామాల్లో గల జిల్లాపరిషత్ ఉన్నత పాటశాలలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా నేత్రదానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వెల్ డివిజన్ కంటి వైద్య సహాయకుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరికి కంటిపరీక్షలు నిర్వహించి , వారికీ నేత్రదానం విశిష్ఠత గురించి ,కంటి చూపు కోరకు తీసుకోవలసిన పోష్టిక ఆహరం గురించి వివరించారు. 271 మంది విద్యార్థులకు కంటిపరీక్షలు చేయగా 11 మందికి దృష్టి లోపం ఉన్నట్టు గుర్తించటం జరిగిందన్నారు. వీరికి కంటి అద్దాలకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జితెందర్ రెడ్డి , పాటశాల ప్రదాన ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి ,వెంకట్రామ్ రెడ్డి లు ఉపాధ్యాయులు ,విద్యార్థులుతదితరులు పాల్గోన్నారు.

ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన మైథిలి,రాజేశ్వరి, సుజాత, వాహిద బేగం ఉపాధ్యాయురాలకు ఘనంగా శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. పాఠశాలకు బదిలీ పై వచ్చిన నూతన ఉపాధ్యాయులు తుమ్మ కుమార్ , పాఠశాలకు వచ్చిన సృజన, పద్మజ ఉపాధ్యాయులకు స్వాగత సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుచి రెడ్డి,ఉపాధ్యాయులు కొత్త నరేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులున్నారు.